ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, మార్చి 6, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- III నంబరు --2

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 15

**MONDAY, THE 6th MARCH, 2006**

**12 L.A. VI S. VOL-- III No. - 2**

**15 - Phalgun , 1927 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి)కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : పదునాల్గవరోజు )
సోమవారము, మార్చి **6, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -1)
3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
4. సభా కార్యక్రమము
5. 304వ నియమము క్రింద ప్రస్తావించబడినఅంశము

    రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు గురించి

6. సభా కార్యక్రమము
7. 304వ నియమము క్రింద ప్రస్తావించబడినఅంశము (కొనసాగింపు)

    రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు గురించి

8. 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై చర్చ

    గ్రాంట్ల కొరకు అభ్యర్థన – మూడవరోజు

    అభ్యర్థన నెం. **XXXIII (33)** - పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల

    అభ్యర్థన నెం. **XXXIV (34)** - అడవులు,పర్యావరణం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చిన్న తరహా నీటిపారుదల

    అభ్యర్థన నెం. **XXXV (35)** - సమాచారం, పౌర సంబంధాలు, ఇంధనం, బొగ్గు గనులు

    అభ్యర్థన నెం. **XI (11)** - రోడ్లు, భవనాలు, ఓడరేవులు (కొనసాగింపు)


&&&&&&&

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao and others regarding uninterrupted supply of nine hours' power for agriculture and payment of compensation to the families of farmers who died due to electrical shocks is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the misuse of public money by revising the estimates of Sripada Sagar Project to the tune of Rs. 400 crores and the collusion of officers and contractors under the EPC system is disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy garu and others regarding placing of files before the Assembly on the revision of estimates of Sri Pada Sagar Project in collusion with contractors resulting in misuse of Rs. 400 crores is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding payment of compensation to the farmers who sustained loss on account of hailstorm on 3rd March, 2006 in five districts and to take steps to save the families of labourers who died due to collapse of building in Mamidipally Village of Ranga Reddy district is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddy Ramulu garu regarding establishment of a Government Degree College and five Government Junior Colleges in Metpally Constituency is disallowed.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): డిస్ ఎలవ్ అంటే రైతులకు నష్టపరిహారం ఇస్తారా, ఇవ్వరా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: డిస్ ఎలవ్ అయిన తరువాత ......

(INTERRUPTIONS)

డా.జి. విజయరామా రావు (స్టేషన్ ఘనపూర్) : విద్యుత్ షాకు వల్ల చాలా మంది రైతులు ....

మిస్టర్ స్పీకర్: విద్యుత్‌చ్ఛక్తి పైన ఈరోజు మాట్లాడండి.

(ఈ సందర్భంగా సి.పి.ఐ, పి.పి.ఐ (యం)కి చెందిన పార్టీ సభ్యులు "శ్రీపాదసాగర్ ప్రాజెక్టు అక్రమ అంచనాల బాధ్యతలపై కఠిన చర్యలు చేపట్టాలి'' అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చెయ్యసాగారు)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: విజయరామారావు గారు, చాడా వెంకట రెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు, the matter is before me and I have also written to you. Vijaya Rama Rao garu and Kishan Reddy garu we can take it up in Energy Demand.

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, ............. (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఈరోజు ఎనర్జీ డిమాండ్స్ ఉన్నాయి. కరెంట్ పైన చర్చించడానికి ఈరోజు డిమాండ్స్ ఉన్నాయి. డిమాండ్స్ కంటే మంచి అవకాశం ఏముంటుంది? సుదీర్ఘంగా మాట్లాడడానికి డిమాండ్స్ కంటే మంచి అవకాశం ఉండదు. Demands are there, other provisions are there. డిమాండ్స్‌లో మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. You can take it up in Demands and that option is available to you. ఈరోజు మీకు మాట్లాడడానికి అవకాశం ఉంది. కిషన్ రెడ్డి గారు, మీరు ఏదైతే చెబుతున్నారో దాని పైన చర్చ అవసరం అనుకుంటే you give me notice and I will sort it out. You can raise it in zero hour and we can do something about it.

Nomula Narasimhaiah garu, Chada Venkat Reddy garu, the matter raised by you is not closed.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): ఫైల్స్ మీ ముందు పెట్టమని చెప్పాము కదా!

MR. SPEAKER: What I have done about it I have already told the House. The action initiated by the Chair is also informed to the Floor Leaders.

శ్రీ నోముల న ర్సింహయ్య (నకిరేకల్): పులిచింతలకు సంబంధించి అనేక రకాల అవకతవకలు జరిగాయి.

మిస్టర్ స్పీకర్: మీరు వేచి చూడండి. మిగతా సబ్జెక్ట్స్ పెన చర్చించవచ్చు కదా! You can take it up. You wait for a few days.

(అంతరాయం)

అందుకే చెప్పాను కదా, you can wait for few days and I will call for Floor Leaders meeting. అందరి ఫ్లోర్ లీడర్స్‌ని పిలుస్తాను. మీరందరూ మాట్లాడుదురు గాని.

ఉ.8.40

(అంతరాయం)

డా.జి.విజయరామారావు: చనిపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

మిస్టర్ స్పీకర్: విజయరామారావు గారు! మీరు లేవనెత్తిన కరెంట్ ఇష్యూ పైన ఈరోజు చర్చ జరగబోతుంది. ఈరోజు డిమాండ్స్‌లో టేకప్ చెయ్యండి మీరు. ఈరోజు ఎజెండా చూడండి. దయచేసి వినండి.

(అంతరాయం)

When I am speaking, you have to listen. When you come to the House you must know that it is listed on the Demands. ఈరోజు డిమాండ్స్ ఉన్నాయి. అది కాకుండా ఇంకా దీనిపైన స్పెసిఫిక్‌గా చర్చ కావాలంటే you give me a notice. You know that the House has to run according to certain Procedures and Rules. It has to be debated.

Every day we are losing question hour.

(అంతరాయం)

విజయరామారావు గారు! మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు ప్రాముఖ్యత లేదని నేను అనడం లేదు. దాని పై చర్చ జరగడానికి మార్గాలు చూపిస్తున్నాను.

(అంతరాయం)

సభలో ఏదైనా జరగాలంటే, చర్చ ద్వారానే వస్తుంది. This is the House where discussions have to take place. ఇక్కడ చర్చ ద్వారానే పరిష్కారం అవుతుంది. చర్చ జరగాలంటే, రూల్స్, ప్రొసీజర్స్ ప్రకారం రావాలి. You know the Rules. ఆ అంశం పై చర్చ జరగడానికి నేను మార్గాలు చూపిస్తున్నాను. ఈరోజు డిమాండ్స్ ఉన్నాయి,దాంట్లో మీరు మాట్లాడండి. You have raised an important issue and I am not disputing it. Otherwise, if you want to raise specifically you raise during zero hour. If you want separate discussion you give me notice. Those options which are available to raise before the House are given to you.

(INTERRUPTIONS)

Venkat Reddy garu, Nomula Narasimhaiah garu, Dayakar Rao garu, Keshav garu the material received has been sent to the Government and whenever reply comes all the Floor Leaders would be called. ఆ అంశం గురించి నేను చెప్తాను. We have to go ahead. The House cannot be stalled on account of one issue. The House has to go. ఆ సబ్జెక్ట్ క్లోస్ చెయ్యలేదు. The matter is before us. You give me some time. I have already written to all the Floor Leaders.

(INTERRUPTIONS)

You ask your leader what has been written. This is the action taken by the Chair on the matter.

నోముల నర్సింహయ్య గారు! మొన్న, అంతకుముందు కూడా టైం వేస్ట్ అయ్యింది. ఈరోజు మూడవ రోజు. We have to get with other business. The matter is not closed. I am making it very clear. Let the reply come from the Government. దానిపైన, నేను డెఫినెట్‌గా వే అవుట్ చూపిస్తాను. The matter is before me and I have not closed it. Let it come to me. I will call all the Floor Leaders. అక్కడ నుండి సమాధానం రాకముందు మిగతా అంశాలను పక్కన పెట్టి we cannot continue the House like this. We have to go ahead with the Businees. ఈరోజు మనకు ఎజెండా ఉంది. డిమాండ్స్ స్టార్ట్ అయి మూడు

రోజులయ్యింది. ఒక్క అంశం పైన కూడా చర్చ జరగలేదు. క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాము. I have to get the House moving. మీరు లేవనెత్తిన అంశాన్ని క్లోస్ చేస్తే బాగుంటుంది.

మిగతా అంశాలను చర్చించడానికి the House has to move forward. Let the Government give reply.

మీరు లేవనెత్తిన అంశానికి I will find a way out. The House has to move. I have to find out a via media solution to the problem. I said and the Government said that they would react. Let the reply come from the Government. If you are not happy with it you can use other options. You meet me in my chambers. Now, I am not allowing any further discussion. ఇంతకంటే ఇంకేమి కావాలి?

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): ఫైల్స్ పెట్టమనండి.

MR. SPEAKER: You meet me in my chambers. This House consists of 295 Members. రోజు క్వశ్చన్ అవర్ విషయం పైన అడుగుతున్నారు. I am not getting into the subject. I have already gave options. I have asked the Government. You wait for a few days. The matter is not closed. The issue is very clear. Leave it there. What has been said in the Floor Leaders meeting also I have decided.

Ramakrishnudu garu, the issue is very clear now. May be you don't agree with it. The action taken is intimated to all the Floor Leaders.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): మేము ఏదైతే డిమాండ్ చేసామో, దానిపై సమాధానం లేకుండా, వేరే లెటర్ రాసి రిపోర్ట్ అంటున్నారు.

మిస్టర్ స్పీకర్: అదే విధంగా హౌస్‌లో చెప్పాను. దాని ప్రకారం లెటర్ రాసాను. Wwe will leave it there. You can write to me.

SRI Y. RAMAKRISHNUDU: We have got very strong objection.

MR. SPEAKER: The subject is not closed. It is a question of time. We have to go ahead with the business. Via media option has been given. When I told you so clearly about the procedure I cannot help any further. మీరు లేవనెత్తిన అంశం పై మీకు ఆప్షన్స్ ఉన్నాయి.

(INTERRUPTIONS)

The subject is not closed. మీ ముందు ఆప్షన్ ఉంది. The matter is not closed. It is a question of time టైం కూడా ఎందుకంటే, we have to go back to the agenda. మేము తీసుకున్న నిర్ణయం మీకు తెలపడం జరిగింది. Vijayaramarao garu, the subject is not closed. You have the option of discussing it in demands.

(INTERRUPTIONS)

చర్చించడానికి అవకాశాలు ఉన్నాయి. I have made it abundantly clear. కరెంట్ ఇష్యూ పైన మాట్లాడడానికి మీకు అవకాశం ఉంది. ఈరోజు మీరు మాట్లాడండి. ఈవిధంగా అయితే ఎలా అండి?

డా.జి.విజయరామా రావు: రైతులను ఆదుకోవాలి.

MR. SPEAKER: I will take up the Question Hour. టీ బ్రేక్‌లో ఫ్లోర్ లీడర్స్ అందరినీ పిలుస్తాను. We will sort out. Let us go ahead with Question Hour.

(ఈ సందర్బంగా తెలుగు దేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు " టెండర్స్ ఫైల్స్ స్పీకర్ ముందు ఉంచాలి" , '' జలయజ్ఞం కాదది వై.ఎస్. ధన యజ్ఞం" అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చెయ్యసాగారు)

మిస్టర్ స్పీకర్: ఇది మంచి పద్ధతి కాదు. ఈరోజు ఎజెండా కంటిన్యూ చెయ్యనివ్వండి. ఈవిధంగా చేస్తే ఎట్లా? We have to regulate the business. We cannot stick on to one point. The issue is not closed. మిగతా సభ్యులు అందరూ ఉన్నారు.

డా.జి.విజయరామా రావు: రాత్రి పూట విద్యుత్ సరఫరా చేసినందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా ముప్పై రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

MR. SPEAKER: Vijayarama Rao garu, you cannot continue the House in this way. ఏమి మాట్లాడకుండా, చర్చించకుండా ఈ విధంగా చేయడం బాగుండదు. During tea break, you can meet me. క్వశ్చన్ అవర్‌ని కంటిన్యూ చేద్దాము. We will take it up. మీరు లేవనెత్తిన అంశాన్ని ఏ రూపంలో టేకప్ చేద్దామో I will examine that.

డా.జి. విజయరామారావు: ఈ కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మీరు డైరెక్షన్ ఇవ్వాలి. చర్చ అనేకసార్లు జరిగింది.

MR. SPEAKER: I have made it very clear. The issue is not closed. I have not closed the matter. It is the question of time. Give me some time. You have your options. You have to co-operate. All party Members are agitating when questions are declared has deemed to have been answered. I have made it abundantly clear. The matter is not closed. I will come back to the Floor Leaders. Give me a couple of days. We are in the midst of demands discussion. I am sorry. The matter is closed. If anything else is there, during tea break I will call all the Floor Leaders and I will discuss. Vijaya Rama Rao garu, we cannot continue like this. During Tea Break I will call all of you and I will find out a solution. This is not proper. I have made it very clear.

Now, the House is adjourned for 10 minutes.

(The House then adjourned at 8.47 AM)

(విరామానంతరం సమావేశం తిరిగి ఉ. 10 . 50 లకు ప్రారంభమయింది )
( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

(అంతరాయం)

శ్రీ చాడా వెంకటరెడ్డి:- ఫైల్స్ పెట్టించమనండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఆ ఇష్యూ పైన I was very clear. Via-media we worked out. I already sought explanation from the Government. అందరితో మాట్లాడాను. రిపోర్టు రాగానే I will talk to the Floor Leaders. We will take up the issue.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి ఫైల్ పెట్టించాలన్న స్లోగన్స్) (తెలుగు దేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు కొంతమంది తమ తమ సీట్లు వదిలి ముందుకు వచ్చారు )

MR. SPEAKER: We now go on to 304. I am sorry. The House has to move forward. మీకు ఆప్షన్స్ ఉన్నాయి. I sought the explanation from the Government. Let the explanation come. ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత I will come back to the Floor Leaders. We have to move forward. I have enlightened all the Floor Leaders. Via-media solution has been put forward to all the Floor Leadeers. Kindly cooperate. Wait for a few days.

(అంతరాయం)

ఈ ఆప్షన్స్ మీ ముందు ఎప్పుడూ ఉంటాయి. Let the House move forward. We are moving forward to 304. ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత తప్పనిసరిగా ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి నేను మాట్లాడతాను. You wait till the explanation comes. Let the agenda continue. I request all the Floor Leaders to kindly cooperate. No more on this. Nothing more on the issue. Wait for a few days till the explanation comes. Udaya Bhanu Garu..

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) : అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన రాష్ట్రంలో కూడా ప్రవేశ పెట్టారు.

(అంతరాయం)

(సిపిఐ, సిపిఎమ్, టిఆర్ఎస్ టిడిపి శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ఫైల్ పెట్టాలని స్లోగన్స్ ఇవ్వసాగారు)

MR. SPEAKER: We are in 304. I request all the members to cooperate. Nothing more on the subject. The matter has been discussed abundantly in the Floor Leaders' meeting. The matter is closed. I have given you the options. నేను ఆప్షన్స్ చెప్పాను. ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత అందరితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాను. చాలా ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉన్నాయి. మూడు రోజుల నుంచి ఇదే అంశం పైన ఆగడం బాగుండదు.

మ్యాటర్ క్లోజ్ చేయాలి. ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత అప్పుడు నిర్ణయం తీసుకోవచ్చు. I have made it abundantly clear. I am sorry. It is not proper.

(జలయజ్ఞం కాదిది – ధన యజ్ఞం అన్న ప్లకార్డ్స్ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు ప్రదర్శించసాగారు)

మిస్టర్ స్పీకర్:- ఎవ్రీ మార్నింగ్ అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులు వచ్చి అడుగుతున్నారు. నేను మీకు చెప్పాను. ఈ సబ్జెక్ట్ క్లోజ్ కాలేదు. మాట్లాడడానికి అవకాశం ఉంది. వారి ఎక్స్‌ప్లనేషన్ వచ్చిన తరువాత మాట్లాడవచ్చు. Floor Leaders kindly cooperate.

(అంతరాయం)

ఈ విధంగా ఉంటే ఎలా? The agenda has to continue. అనేక అంశాలు చర్చించవలసి ఉంది. ఈ విధంగా అయితే హౌస్ నడవదు. I request all the members to kindly cooperate.

(స్పీకర్ పోడియం వద్ద నుంచి ఫైల్స్ పెట్టించాలి ఫైల్స్ పెట్టించాలి అన్న స్లోగన్స్)

If this is the way, I am sorry I have to name you. I am sorry. I am naming you. The House has to move forward. There is a lot of business. Now the Minister for Legislative Affairs.

SRI K.ROSAIAH: Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of House for two days."

1. Sri Amaranatha Reddy, N.
2. Smt. Aruna Padala
3. Sri Atchannaidu, K.
4. Sri Ayyannapatrudu, Ch.
5. Sri Babu Ramesh, Ch.
6. Sri Dayakar Rao, Errabelli
7. Sri Devender Goud, T.
8. Sri Govindappa B.C.
9. Sri Harishwar Reddy, K.
10. Sri Janardhan Reddy, N.
11. Smt. Jayalakshmamma, G.
12. Sri Jayaprakash, T.
13. Sri Jogulu, K.
14. Sri Kala Venklata Rao, K.
15. Sri Keshav, P.
16. Smt. Lalitha Kumari, L.
17. Sri Maruthi, S.

18. Sri Mohana Rao, K.
19. Sri Narender Reddy, V.
20. Sri Narendra Kumar, D.
21. Sri Rajeshwar Rao, Ch.
22. Sri Ramakrishnudu, Yanamala
23. Sri Ramesh, D.
24. Sri Ranganayakulu, P.
25. Sri Subba Reddy, S.V.
26. Sri Subbarayudu Kothapalli
27. Sri Syam Sunder Sivaji, G.
28. Smt. Uma Madhava Reddy A.
29. Sri Uma Maheswara Rao, D.
30. Sri Venkata Rao, Ch.
31. Sri Bapu Rao, S.
32. Sri Chandra Sekhar, A.
33. Sri Eshwar, K.
34. Sri Govinda Naik, A
35. Sri Laxma Reddy, Ch.
36. Sri Laxma Reddy, K.
37. Sri Laxmikanatha Rao, V.
38. Sri Narsimha Reddy, Nayani
39. Smt. Padma Devender Reddy, M.
40. Sri Padma Rao, T.
41. Sri Ramalinga Reddy, S.
42. Sri Ravinder Reddy, E.
43. Sri Vijaya Rama Rao, G.
44. Sri Harish Rao, T.
45. Sri Abdul Gafoor, M.
46. Sri Lakshmana Murthy, K.
47. Sri Narasimha, M.
48. Sri Narsimhaiah, Nomula
49. Sri Rajaiah, Sunnam
50. Sri Ranga Reddy, J.
51. Sri Veerahhadram, Thammineni
52. Sri Demudu Goddeti
53. Sri Ravindra Kumar, R.
54. Sri Shaik Nasar Vali
55. Sri Venkat Reddy, Ch.
56. Sri Venkat Reddy, P.
57. Sri Venkateswarlu, Payam
58. Sri Akbaruddin Owaisi
59. Sri Md.Muqtada Khan
60. Sri Mumtaz Ahmed Khan
61. Sri Syed Ahmed Pasha Quadri
62. Sri Mohd.Moazam Khan

MR.SPEAKER: Motion moved. The question is:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following members named by the Hon'ble Speaker be suspended from the service of House for two days."

Sri Amaranatha Reddy, N.
Smt. Aruna Padala
Sri Atchannaidu, K.
Sri Ayyannapatrudu, Ch.
Sri Babu Ramesh, Ch.
Sri Dayakar Rao, Errabelli
Sri Devender Goud, T.
Sri Govindappa B.C.
Sri Harishwar Reddy, K.
Sri Janardhan Reddy, N.
Smt. Jayalakshmamma, G.
Sri Jayaprakash, T.
Sri Jogulu, K.
Sri Kala Venklata Rao, K.
Sri Keshav, P.
Smt. Lalitha Kumari, L.
Sri Maruthi, S.
Sri Mohana Rao, K.
Sri Narender Reddy, V.
Sri Narendra Kumar, D.
Sri Rajeshwar Rao, Ch.
Sri Ramakrishnudu, Yanamala
Sri Ramesh, D.
Sri Ranganayakulu, P.
Sri Subba Reddy, S.V.
Sri Subbarayudu Kothapalli
Sri Syam Sunder Sivaji, G.
Smt. Uma Madhava Reddy A.
Sri Uma Maheswara Rao, D.
Sri Venkata Rao, Ch.
Sri Bapu Rao, S.
Sri Chandra Sekhar, A.
Sri Eshwar, K.
Sri Govinda Naik, A
Sri Laxma Reddy, Ch.
Sri Laxma Reddy, K.
Sri Laxmikanatha Rao, V.
Sri Narsimha Reddy, Nayani
Smt. Padma Devender Reddy, M.
Sri Padma Rao, T
Sri Ramalinga Reddy, S.
Sri Ravinder Reddy, E.
Sri Vijaya Rama Rao, G.
Sri Harish Rao, T.
Sri Abdul Gafoor, M.

Sri Lakshmana Murthy, K.
Sri Narasimha, M.
Sri Narsimhaiah, Nomula
Sri Rajaiah, Sunnam
Sri Ranga Reddy, J.
Sri Veerahhadram, Thammineni
Sri Demudu Goddeti
Sri Ravindra Kumar, R.
Sri Shaik Nasar Vali
Sri Venkat Reddy, Ch.
Sri Venkat Reddy, P.
Sri Venkateswarlu, Payam
Sri Akbaruddin Owaisi
Sri Md.Muqtada Khan
Sri Mumtaz Ahmed Khan
Sri Syed Ahmed Pasha Quadri
Sri Mohd.Moazam Khan

(Pause)

The motion was carried and the members were suspended from the service of the House for two days.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అన్న స్లోగన్స్)

ఉ.11.00

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )

(ప్రజాధనాన్ని కాపాడండి అంటూ ప్రతిపక్ష పార్టీల నుండి నినాదాలు )

(ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అంటూ టి.డి.పి.కి చెందిన పార్టీ సభ్యులు నినాదాలివ్వసాగారు)

డా.ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు ) : రోశయ్యగారూ, వాళ్ల (కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి )పేర్లు కూడా చదవండీ !

(సస్పెండ్ కాబడిన ప్రతిపక్షసభ్యులను మార్షల్స్ బయటకు పంపించి వేశారు )

MR. SPEAKER: We are going on to 304. All the questions listed for today are postponed to a later date. S.N.Qs. are postponed to tomorrow.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము - 1)

All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 33rd Annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 2003-2004, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956 and

2. A copy of the Annual Accounts of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2001-2002, in compliance with Section 619(3) of the Companies Act, 1956 along with reasons for delay.

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Now Kishan Reddy Garu, if you want to register your protest, you may do it. Please limit it only to protest because the subject has been abundantly discussed by this side and that side.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఈ రోజు ప్రతిపక్ష పార్టీలన్నింటిని.......

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

ప్రొటెస్టు ఎందుకు చేస్తున్నానో చెప్పనీయండి. మొట్టమొదటిసారిగా,కాంగ్రెస్ మిత్రపక్ష పార్టీలతో సహా అన్ని పార్టీలను ఈ రోజు సస్పెండ్ చేయడం జరిగింది. అందులో సిపిఐ, సిపిఐ(ఎం), టి.ఆర్.ఎస్. పార్టీలన్నింటిని సస్పెండ్ చేయడం అంటే, ఈ రోజు అధికార పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది......

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

నేను ఇష్యూలోకి పోవడం లేదు. కాకపోతే ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజున ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ఈ పరిస్థితి రావడానికి కారణం ఏమిటి? ఎవరు? ఈనాడు ప్రతిపక్ష పార్టీలన్నీ స్పీకర్‌గారి ముందు ఫైల్స్ పెట్టమని అడుగుతుంటే, ప్రభుత్వం నియంతృత్వంతో వ్యవహరించడం మంచి సంప్రదాయం కాదు. ఈ సభను సజావుగా నడిపించవలసిన బాధ్యత ఒక్క ప్రతిపక్ష పార్టీల మీదే కాదు, ప్రభుత్వం మీద కూడా ఉంటుంది. అయితే ప్రభుత్వం మొండిగా, నియంతృత్వంతో వ్యవహరించకుండా, సంబంధిత ఫైల్స్‌ను స్పీకర్ దగ్గర పెట్టి ఉన్నట్లయితే ఈనాడు ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. ప్రభుత్వం నియంతృత్వంతో శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్‌ను పెట్టనందుకు నిరశనగా, అన్ని ప్రతిపక్ష పార్టీలను సస్పెండ్ చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుగొమ్మ అయిన అసెంబ్లీ చరిత్రలో ఈ రోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుంది. ప్రతిపక్ష పార్టీలన్నింటిని సభ నుండి సస్పెండ్ చేసినందుకు నిరశనగా, ప్రభుత్వం యొక్క నిరంకుశ వైఖరికి నిరశనగా, అవినీతి చర్యలకు నిరశనగా బి.జె.పి. తరఫున సభ నుండి వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు) : అధ్యక్షా, శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్‌ను స్పీకర్‌గారి ముందు, సభ ముందు ఉంచాలి, వాస్తవాల్ని వెలికి తీయాలని అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేయడం జరిగింది. కాని ప్రభుత్వం ఆ ఫైల్స్‌ను తమరి దగ్గర కాని, సభ ముందు కాని పెట్టకపోవడం వల్ల రెండు రోజులపాటు సభా సమయం వృధా అయిపోయింది. ఇందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. ప్రభుత్వం ఫైల్స్ పెట్టనందుకు నిరశనగా బి.ఎస్.పి. పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎల్.రాజారావు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు ) : అధ్యక్షా, రూ.400 కోట్ల ప్రజాధనానికి సంబంధించిన విషయం మీద టిడిపి, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలన్నీ మీ ముందు ఫైల్స్ పెట్టాలని డిమాండ్ చేసినా, మీరు ఆ విధంగా చేయకుండా నిరంకుశంగా వ్యవహరించడం సరైంది కాదు. ప్రభుత్వ తీరును నేను తప్పుపడుతున్నాను. ఈ విధమైన తీరు సరైంది కాదు. ప్రజలకు వ్యతిరేకంగా, కంట్రాక్టర్లకు సహకరించే విధంగా ఉన్న మీ విధానాలకు నిరశనగా మా పార్టీ తరఫున నిరశన తెలియచేస్తూ కూర్చొంటున్నాను.

ఉ.11.10

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, తమరేదైతే రూలింగ్ ఇచ్చారో, అపోజిషన్ వారికి లెటర్సు రాశారో, ప్రభుత్వాన్ని ఇన్ఫర్మేషను అడిగి మీ దగ్గరకు వస్తామని చెప్పి, స్పీకరుగా మీరు ఏ రూలింగు ఇచ్చారో దానిని గౌరవించకుండా అకారణంగా only criticism for criticism sake అన్నట్లు కేవలం సభను స్టాల్ చేస్తూ రెండు మూడు రోజుల నుంచి బిజినెస్ కాకుండా చేయడం సరైనది కాదు. ఒక ప్రాజెక్టు కింద అవినీతి జరిగిందని, ముఖ్యమంత్రి గారు దీనిని తెస్తే, అక్కడ పని జరగకుండా వారిని డీమోరలైజ్ చేయడం మంచిది కాదు. ఇది ఒక మంచి కొరకు జరుగుతోంది. కేవలం బయటకు పోయి, నినాదాలు ఇవ్వడానికి చేయడం మంచిది కాదని మా పార్టీ తరఫున నిరశన తెలియజేస్తున్నాము.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల) : అధ్యక్షా, సభను రెండు మూడు రోజులుగా జరగకుండా, ప్రతిపక్షాలు ప్రాజెక్టులలో అవినీతి జరిగిందని, హౌసును స్టాల్ చేస్తే, ఫైల్సును మీ వద్దకు పంపడం జరిగింది. దీని మీద నిర్ణయం తీసుకుంటామని చెప్పినప్పటికీ కేవలం సభను జరగకుండా అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో విలువైన సమయాన్ని, ఎన్నో విషయాల మీద చర్చ చేయాల్సిన ఈ సభలో ఈ విధంగా చేశారు. ఆల్‌పార్టీ మీటింగు పెట్టి చర్చిస్తామని చెప్పడం జరిగింది. అయినప్పటికీ నిరశన చేసి వాకవుట్ చేశారు. కొందరు సస్పెండ్ అయ్యారు. అమూల్యమైన సమయాన్ని ప్రజల కోసం ఎన్నో సమస్యలను చర్చించకుండా వృధా చేస్తూ ఈ పరిస్థితి తెచ్చినందుకు చింతిస్తున్నాము. నిరశనలను వ్యతిరేకిస్తున్నాము. చర్చ చేసుకోవలసి ఉన్నదని, స్టాల్ చేయకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. కృష్ణారావు (కొల్లాపూర్) : అధ్యక్షా, గత రెండు రోజుల నుంచి ప్రతిపక్షం వాళ్లు శ్రీపాద సాగర్ పైన సభను జరగకుండా చేస్తున్నారు. ఈ రోజు రాష్ట్రానికి సంబంధించి ఇది ఒక్కటే ప్రాజెక్టు కాదు. 46 ప్రాజెక్టులున్నాయి. వాళ్లు చేసిన ఆరోపణలకు ప్రభుత్వం తరపున ముందుకు వచ్చి, పరిశీలన చేసి, ప్రభుత్వం తరపున రిపోర్టు ఇస్తామని చెప్పడం జరిగింది. రెండు మూడు రోజులు ఆగకుండా సభను నడవనివ్వకుండా చేశారు. ఈ ప్రభుత్వంలో ఇప్పుడు రైట్ ఆఫ్ ఇన్ఫర్మేషను యాక్టు వచ్చింది. దానిని వాడుకోవచ్చు. ఇతరత్రా అవకాశాలు ఉన్నప్పటికీ వాటని ఉపయోగించుకోకుండా రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఇతరత్రా అన్ని రకాల స్కీమ్సు ప్రభుత్వానివి ఉన్నాయి. వాటిని చర్చించలేదు. ఈ విధంగా ఎవరు చేసినా సమర్ధనీయం కాదు. మళ్లీ ఈ విధంగా జరగకుండా చూడాలి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా సిపిఐ, సిపిఎం, ఎంఐఎం, టిఆర్ఎస్ సభా కార్యక్రమాలకు అడ్డం తగులుతూవుంటే, తమరు ప్రయత్నించారు, వివిధ రకాలుగా ప్రభుత్వం వైపు నుంచి ఏదో సర్దుబాటు చేయడానికి. ఏ సమస్య అయినా చర్చల ద్వారా అక్కడి కక్కడ పరిష్కారం కాదు. ప్రజాస్వామ్యంలో యాంపుల్ ఆపర్చ్యూనిటీస్ కల్పించింది. మీరు కొన్ని సమస్యలు లేవనెత్తారు. సమాధానం చెప్పాము. తృప్తి కలగకపోతే దేనికి ఉండే పద్ధతులు దానికి ఉంటాయి తప్ప, సభను స్తంభింపచేయడం మంచిది కాదు. ఎంత నచ్చచెప్పినా వినకుండా ఉన్నపుడు, సభను నడవనివ్వడం లేదని తమ అనుమతితో భారమైన హృదయంతో ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి బయటకు పంపించడం జరిగింది. మాకు సంతోషం కాదు. తమకు గుర్తు చేసున్నాను. పోయిన గురువారం అనుకుంటాను, శాసన సభ ప్రారంభం కాగానే ఏ రూలు కిందకూ రాని అంశాన్ని, విశాఖపట్నంలో జరిగిన ఎన్నికను రద్దు చేసి, మళ్లీ ఎలక్షను జరపడానికి నిర్ణయిస్తే దానిని ఏ నిబంధన కింద చర్చించవచ్చో నాకు తెలియదు. అడిగితే నిబంధన చెప్పడం లేదు. వాళ్లు ఒకే కార్యక్రమం పెట్టుకున్నారు. సభాకార్యక్రమాలు నడవనివ్వకూడదు అని. ప్రజాహిత కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియకుండా అడ్డుగోడ కట్టాలి. ఏకవాక్య నిర్ణయంతో వచ్చినపుడు ఆ రోజు కూడా ఇలా వ్యవహరిస్తే తమరు చూసి సర్దుబాటుకు ప్రయత్నించారు. కాకపోవడంతో రెండు రోజులు సస్పెన్షనుకు మూవ్ చేయడం జరిగింది. మరుసటి రోజున మిత్రుడు కోరితే, సస్పెన్షనును ఉపసంహరించుకుని మళ్లీ సభలోకి రప్పించాము. ప్రతిపక్షాలు అంటే గౌరవ భావం కలిగిన ప్రభుత్వంగా వారి వాదనను కూడా వినాలి. నిబంధనలకు అనుగుణంగా ఎక్కడైనా ఏ చర్చకైనా తయారుగా ఉన్నామని పదే పదే చెబుతూ ఉన్నాము. సస్పెన్షనును ఉపసంహరించుకుని మళ్లీ సభలోకి రప్పించాము.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీపాదరావు స్టేజ్ 2 గురించి వచ్చింది. అది లాస్ట్ క్వశ్చను. క్వశ్చను ప్రింటయి ఎజెండా అందరికీ సర్క్యులేట్ అయింది. సందేహాలు ఉంటే, పొరబాటు జరిగిందనే భావన ఉంటే మేము సస్పెన్షనును ఉపసంహరించుకునే ఆస్కారం ఎక్కడ ఉంటుంది? మేము స్పష్టంగా నిజాయితీగా వ్యవహారాలు నిర్వహిస్తూ ఎలాంటి తప్పు జరగలేదు కాబట్టి వారు కూడా రావాలనే తప్ప వారిని బయట పెట్టేసి, క్వశ్చనవరు పూర్తి చేసుకోవాలనుకుంటే, సస్పెన్షనును ఉపసంహరించుకునే వాళ్లం కాము. వారు బయట మాట్లాడినా, నిన్న మాట్లాడినా, కిషన్ రెడ్డి గారు

వాకవుట్ చేసే ముందు మాట్లాడినపుడు ఏమన్నారంటే, మేము ఫైల్సు తీసుకువచ్చి ఇక్కడ పెట్టమన్నాం, పెట్టలేదు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు కాంగ్రెసు పార్టీ స్పీకరు ముందు ఫైల్సు పెట్టమని అన్నపుడు ఆనాడు అన్నిటికీ కాకపోయినా కొన్నిటికి మేము పెట్టామన్నారు.

అధ్యక్షా, తమకు గుర్తుకు తెస్తున్నాను. ఆనాడు రైట్ ఆఫ్ ఇన్ఫర్మేషను చట్టం లేదు. చట్టం తీసుకురావాలని కాంగ్రెసు పార్టీ పదే పదే అడిగినప్పటికీ మొహం చాటేసి జవాబు చెప్పే పరిస్థితి లేకుండా సమాచారం ప్రజలకు తెలియకుండా రహస్యంగా ఉండాలని, మన బ్రతుకు బట్టబయలు అవుతుందని ఆ చట్టం తీసుకురాకుండా తప్పించుకు తిరిగిన పెద్ద మనుష్యులు. గుర్తు చేసుకోవాలి. ఈ ప్రభుత్వం వచ్చి చట్టం తీసుకువచ్చాము. రెట్ ఆఫ్ ఇన్ఫర్మేషను ఉంది. మేము చెప్పాము. మీరు ఏ సమాచారం కావాలన్నా ఒక పద్ధతి ఉంది. దరఖాస్తు ఇవ్వండి. సంబంధిత అధికారి నుంచి ఇన్ని రోజులలో సమాధానం రావాలి అని నిర్దేశించబడింది చట్టంలో. నిర్ణయించిన కాలంలో ఇవ్వకపోతే పెనాల్టీ వెయ్యడానికి ప్రొవిజన్ ఉంది. ఏ ఇన్ఫర్మేషను అయినా అడగండి. అంతేకాకుండా వారు కొన్ని ఆరోపణలు చేశారు. వాటికి సంబంధించిన సమాచారం తమరు మొట్టమొదటి రోజున అడిగేరు. అధ్యక్షా, తమరు గుర్తు తెచ్చుకోండి. కాగితాలు చేతిలో ఉన్నాయని చెప్పి, ఇవ్వమని అంటే సంతకం చేసి, ఇవ్వడానికి ఇష్టపడలేదు. 24 గంటల తర్వాత సంతకాలు చేయకుండా మా వద్ద సమాచారం ఉందని పంపించారు. అందుచేత సంతకం చేయకపోయినా తాము దీనిపైన వివరణ అడగటం జరిగింది. ఈ రోజు ఉదయం తమ ఛాంబరులో సర్దుబాటు చేసి, కార్యక్రమాలు హుందాగా నడుపుకుందాము, ఏ సమస్యనైనా చర్చించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పాము. కాదని, ఫైల్సు మా వద్ద పెట్టాలని, మీ ముందు పెట్టాలని వాదన, వ్యవహారం చేస్తున్నారు.

మొన్న డిసెంబరు 3 నుంచి 20వ తేదీ వరకూ శాసనసభ సమావేశాలు జరిగేయి, తమకు తెలుసు అధ్యక్షా. మీ ఆధ్వర్యంలో జరిగేయి. అంతకు ముందు మిత్రులు కిరణ్‌కుమార్ రెడ్డి గారు, ఉదయభాను గారు అడిగేరు. గత ప్రభుత్వ పరిపాలనలో జరిగిన అక్రమాల మీద మేము ఫైల్సు పెట్టమని డిమాండు చేస్తాము మీరు పెట్టాలని. నేను స్పష్టంగా చెప్పాను. రైట్ ఆఫ్ ఇన్ఫర్మేషను యాక్టు వచ్చింది. ఆ యాక్టు కింద సమాచారం అడగండి. ఫైల్సు పెట్టమనే సంప్రదాయం దయచేసి అడగవద్దు. మా కాంగ్రెసు పార్టీలో ఉన్న యువకులు అడిగినప్పటికీ వారికి ఆగ్రహం వస్తుందని తెలిసినా, మన పార్టీ అనే పక్షపాతం లేకుండా మేము దానికి అంగీకరించలేదే.
ఉ.11 .20

ఎవరికి సమాధానం చెప్పాలి ? నిన్న కూడా ఇదే సమాధానం చెబుతున్నాము . రేపు కూడా ఇదే సమాధానం చెప్పబోతున్నాము . ఫైల్స్ తెచ్చి ఇక్కడ పెట్టండి అని వెనుకటి రోజులలో డిమాండ్ చేరు . రైటాఫ్ ఇన్ఫర్మేషన్ చట్టం వచ్చిన తరువాత దానిలో ఉన్న ప్రొవిజన్స్ ప్రకారం ఎందుకు పోవడంలేదు ? ఇందాక టిడిపి మిత్రులు అంటున్నారు . శాసనసభలో చర్చ కూడదా ? శాసనసభ చూడకూడదు అని ఉందా అని అన్నారు . బిల్ వచ్చినపుడు ప్రాధాన్యత ఉండవలసి వస్తే శాసనసభలో పెట్టే ప్రొవిజన్ ఉండాలని రైటాఫ్ ఇన్ఫర్మేషన్‌లో ఎందుకు పెట్టలేదు అన్నారు. వారు మహా మేధావులు, బాగా చదువుకున్న వారు, విషయ పరిజ్ఞానం వున్న వారు

మరి ఎందుకు పెట్టలేదు ? అంటే సమాధానం లేదు . ఈ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం ఉంది . శాసనసభ కార్యక్రమాలు సజావుగా జరగాలని ఎప్పుడు కోరుకుంటూము, మనస్ఫూర్తిగా, నిద్రలో కూడా ఇందుకు భిన్నంగా వెళ్లే వైఖరి లేదు .

స్పీకరుగారికి గౌరవాన్ని ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము . చాలా సందర్భాలలో ఇది కూడదు, ఇది సభా గౌరవాన్ని కించపరిచే విధంగా ఉందని – 2004, ఏప్రిల్‌లో జరిగిన ఎన్నికలలో ప్రజలతీర్పు ఇప్పటివరకు జీర్ణం చేసుకోలేదు . అటుపోయాము ( ప్రతిపక్షం వైపు ) అని అనుకోవడంలేదు . ఎంతసేపు అక్కడ కూర్చుని, ఇక్కడ కూర్చున్నట్లుగా కలలు కనడం, వారే ఇంకా ముఖ్యమంత్రులు అనుకోవడం, మంత్రులు అనుకోవడం మేము చెప్పినట్లుగానే పరిపాలన సాగాలనే భ్రమ తొలగిపోలేదు . అది తొలగిపోనందున సభ సజావుగా నడవడానికి వారి వైపు నుండి సహకారం అందడంలేదు . కేవలం నిరంకుశత్వంతో వారు, ఆ రోజు శాసనసభలో రాజశేఖర రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నపుడు 90 మంది శాసనసభ్యులు ఉన్నా కూడా లెక్కచేయని వారు ఫైలు పెట్టమంటే చట్టం లేదని అన్నారు . కొన్ని అరుదైన సందర్భాలలో అడిగారు . చివరకు రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో బహిష్కరణకు గురైన తరువాత గాంధీగారి దగ్గరకు వెళ్లి కూర్చుంటాము అంటే తాళం వేసి గాంధీగారి దగ్గరకు పోవడానికి వీలులేదని నిరంకుశత్వంతో వ్యవహరించిన రోజులు అవి . అవి చీకటి రోజులు, మరపురాని రోజులు.. ఈ రోజు గాంధీగారి విగ్రహం దగ్గరకు వెళ్లడానికి అభ్యంతరం పెట్టలేదు . సర్దార్ వల్లభాయి పటేల్‌గారి స్టాచ్యూ దగ్గరకు వెళ్లండి, ఎవరూ అభ్యంతర పెట్టరు, బయట ప్రకాశంపంతులుగారి స్టాచ్యూ ఉంది ఎవరూ అభ్యంతరపెట్టరు . వెళ్లవచ్చు . ఎన్ . టి రామారావుగారి దగ్గరకు వెళ్లండి . అక్కడ చెట్లు అవి ఉన్నాయి . అక్కడకు వెళ్లి కూర్చుంటాము అంటే ఎవరూ అభ్యంతరం పెట్టడంలేదు . మా తరపున, వారి తరపున ఎంత వ్యత్యాసం ఉందో తమద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి మనవిచేస్తున్నాను . శ్రీపాదసాగర్ పొరబాటు గురించిగానీ మరొక పొరబాటు గురించి కానీ చర్చ సాగుతూ ఉంది . దాదాపు 44 సమావేశాలు జరిగాయి . విస్తృతంగా చర్చిస్తున్నారు . ఏవో ప్రశ్నలతో వస్తున్నారు . ప్రభుత్వం తరపునుండి అధికారులు సమాధానం చెబుతున్నారు . ఇంత జరిగినా తృప్తికాకపోతే కాగితం తెచ్చి ఇస్తే దానికి కాదని అనడంలేదు . తమరు ఆశించిన విధంగా సమాధానం పంపుతాము తమరు చూడండి . ఆ సమాధానం ఈ రోజు చెప్పేవరకు అది కూడా వారికి తృప్తి కలిగించలేదు . దురదృష్టం . మాతో కలిసి మొన్నటి ఎన్నికల్లో పోటీచేసిన మిత్రపక్షాల వారు సిపి ఐ, సిపిఎం, టిఆర్ఎస్ వారితో కలిశారని అనము . వారు వెళ్లిన తరువాత వీరు వెళ్లే పరిస్థితి రావడం విచారకరమైన విషయం . మిత్రులయినా అవగాహన చేసుకుని, అర్థం చేసుకుని ప్రభుత్వం వైపు నుండి తప్పిదం ఉంటే ఎత్తి చూపమని కోరుతున్నాము తప్పు కప్పిపుచ్చాలని లేక మరేదోవిధంగా చేయాలనే మాట లేదు . పాలకపక్షం, ప్రతిపక్షంలోని ప్రతి శాసనసభ్యుడు కూడా ప్రభుత్వం పనితీరును జాగ్రత్తగా పరిశీలించే సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంటుంది . పార్టీలు అడ్డం రావలసిన అవసరం లేదు . పొరబాటు ఉంటే చెప్పాలి . ముఖ్యమంత్రిగారు మొన్ననే ఇక్కడ ఒక మాట అన్నారు . ఏ విషయంలో నైనా పొరబాటు జరిగితే యాక్షన్ తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు . గత 9 సంవత్సరాల పరిపాలన , జరిగిన వ్యవస్థ, సంఘటనల గురించి

చెప్పాల్సి వస్తే సమస్య కాదుగానీ, తెచ్చి తప్పకుండా చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . మీకు కూడా కొంత బాధ కలిగినందుకు మన్నించాలని కోరుతున్నాము . వారి ప్రవర్తనకు విధిలేక, బాధతో పంపాము తప్ప హృదయాపూర్వకంగా , సంతోషంగా కాదని మనవిచేస్తున్నాను . మరొకసారి గుర్తుచేస్తున్నాను . మా మిత్రులు కాంగ్రెస్‌పార్టీ నుండి అడిగినపుడు కొంచెం కోపం కూడా వారికి వచ్చింది . రోశయ్యగారు ఇట్లా అంటారు, ప్రతిదానికి రూల్స్ చెబుతారు అని భావించి వుండవచ్చు . ఉన్న చట్టం అది . ఫైల్స్ పెట్టడం సాధ్యం కాదు . రైటాఫ్ ఇన్ఫర్మేషన్ ప్రకారం ఏ పార్టీ అయినా, ప్రతి శాసనసభ్యుడు, మాజీ శాసనసభ్యుడు కానీ మరొకరు గానీ ఏ ప్రజావర్గాల తరపున అయినా ఏ స్థాయిలో ఉన్నా, సమాచారం పొందే స్వేచ్ఛ ఉందనే మాట మరొకసారి గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, రోశయ్యగారు చాలా విశదంగా చెప్పారు . ఒక మాట చెప్పదలచుకున్నాను . ఇప్పటికి మేము అధికారంలోకి వచ్చి 21 మాసాలు పూర్తి అయింది . 22 వ మాసం జరుగుతున్నది . ఏ ఒక్క విషయంలోనూ పారదర్శకత తో వ్యవహరించాలని సంపూర్ణమైన నమ్మకం, విశ్వాసంతో వ్యవహరిస్తున్నాము . ఇదేమిటి అధ్యక్షా ? వాళ్లు ఫైల్స్ పెట్టమని అన్నారు . ఆ ఫైల్స్ విషయంలో బుధవారం చెప్పింది రోశయ్యగారు ఇంతకుముందు చెప్పినట్లు తప్పులువారు చేసి , ఎన్నికలలో సొమ్ములు వారు పంచి, ఒకచోట టిడిపి నాయకుడిని, కార్యకర్తను అరెస్ట్ చేస్తే రు 5 లక్షల 20 వేలు దొరికింది . మరొకచోట రు 2 లక్షల 50 వేలు దొరికింది . రు 7 . 5 లక్షలు వాళ్లు పంచుతుంటే, పట్టుకుంటే దానికి సంబంధించి ఎన్నికల్లో మేమేదో తప్పుచేసినట్లు ప్రెజెంట్ చేయడానికి ప్రయత్నం చేశారు . సొమ్ములు పంచేది వాళ్లు, మేము ప్రభుత్వం నుండి ఏమీ చేయలేదు . సొమ్ములు పంచుతూ, అకృత్యాలు చేసేవారిని పట్టుకుని కేసులు పెట్టాము . సొమ్ములు పంచే కార్యక్రమం జరిగిందని ఎలక్షన్ కమీషన్ ఎన్నిక వాయిదా వేసింది . తప్పు మాదే అయినట్లు వాళ్లు ప్రెజెంట్ చేయడానికి ప్రయత్నం చేశారు . ఆ రోజు బుధవారం సస్పెండ్ అయ్యారు . రోశయ్యగారు గురువారం అన్నారుగానీ యాక్చుయల్‌గా బుధవారం జరిగింది . ఆ రోజు రెండురోజులకు సస్పెండ్ చేస్తే మరుసటిరోజు ఉదయం , కమ్యూనిస్ట్ పార్టీ , మిగిలిన పక్షాలు కూడా ప్రధాన ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ జరగడం బాగుండదు, మీరు చేసిన సస్పెన్షన్‌ను రీవోక్ చేయాలని రెండవరోజు అంటే రోశయ్యగారు చెప్పినట్లు క్వశ్చన్ లిస్ట్ అయింది . ఈ శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఏదన్నా ఇర్రెగ్యులారిటీ జరిగినట్లు మాకు అనుమానం ఉంటే దాచి పెట్టుకోవాలని ప్రయత్నం చేయాల్సి వస్తే, వాళ్లు అడిగినప్పుడు రెస్పాండ్ కాకుండా వూరికే కూర్చుంటే సరిపోతుంది . దాచి పెట్టుకోడానికి ఏ మాత్రమూ లేదు కాబట్టి చెప్పాము . ఏ విషయంలోను, ఏదీ దాచి పెట్టుకోవడంలేదు . పరిటాల రవి హత్యకేసులో కూడా చంద్రబాబునాయుడు గారు గవర్నరుగారి దగ్గరకు వెళ్లి నా కుమారుడిపైన, క్యాబినెట్‌లో మంత్రి అయిన దివాకర రెడ్డిగారిపైన అనుమానం ఉందని అంటే 24 గంటలు జరగకుండా వాళ్లు అడిగిన మేరకు, గవర్నరుగారి దగ్గర ఇచ్చామని, సిబి ఐ ఎంక్వయిరీ వేయాలని చెప్పారు .
ఉ.11.30

సి.బి.ఐ. ఎంక్వైరీ వేయాలంటే, వారు అడిగిన మేరకు 24 గంటలు తిరగకుండానే వేసాము. నేను ఊర్లో వుంటే, గంట తిరగకుండానే వేసేవాడిని. ఈ సంఘటన జరిగినపుడు నేను ఎక్కడో విశాఖపట్నం జిల్లాలో పర్యటనలో వున్నాను. మరుసటి రోజు వచ్చిన వెంటనే కనీసం ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా సి.బి.ఐ. ఎంక్వైరీ నా కుమారుడిపైనా, దివాకర రెడ్డి గారిపైనా వేయడానికి ఏ మాత్రమూ వెనుకాడ లేదు. మాకు దాచి పెట్టుకోవాలనే వుంటే, డైరక్ట్‌గా కాని, ఇన్‌డైరక్ట్‌గా కాని మాకు సంబంధించిన వారికి పరిటాల రవి హత్య విషయంలో సంబంధం వుండి వుంటే మేము ఎందుకు ఎంక్వైరీ వేసుకుంటాము ? కాని ఆ విధంగా సంబంధం లేదు కాబట్టే మేము ఎంక్వైరీ వేసుకోవడానికి ఏ మాత్రమూ వెనుకాడ లేదు. ప్రతి విషయంలోనూ అదే విధంగా పారదర్శకంగా వ్యవహరిస్తున్నాము.

ఈ పర్టిక్యులర్ కేసులో గురువారం నాడు, నేను ఇంతకు ముందుగానే చెప్పినట్లుగా, వారిని సస్పెండ్ చేసిన తరువాత మళ్లీ ఆ సస్పెన్షన్‌ను రీవోక్ చేసిన తరువాత, వారు ఇక్కడకు వచ్చి ఈ పర్టిక్యులర్ కేసులో మేము ఏదో అన్యాయం చేసామనే పద్ధతిలో మాట్లాడితే, ఆ రోజు హౌజ్ ఎడ్జర్న్ అయిపోయిన తరువాత, ఆ పర్టిక్యులర్ కేసు డిస్కషన్‌కు వచ్చినపుడు నేను లేను, ఆ రోజు సాయంత్రం బుష్ పర్యటనతో బిజీగా వున్నప్పటికీ, రాత్రి 8 గంటలకు ఫైల్స్ తెప్పించి, సంబంధిత ఆఫీసర్లను అందరినీ పిలిపించి, ఫైల్స్‌ను పెరిఫై చేయించి, నూటికి నూరు శాతం మేము చాలా స్ట్రాంగ్‌గా వున్నాం ఈ కేసులో అని తెలిసినా కూడా ఒక పద్ధతిని అనుసరించాలనే ఉద్దేశ్యంతో ఎక్కడ ఏ ఫైల్స్ కావాలన్నా – రైట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ చట్టం ప్రకారం, ఏ ఒక్క ఫైల్ అయినా, ఏ ఫైల్‌లో పేపర్ అయినా, వారు అడిగిన వెంటనే ఇవ్వడానికి చట్టం వుంది.

ఇంతకు ముందు మేము ఇదే హౌజ్‌లో అటు వైపు వున్నపుడు రైట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ యాక్ట్ తీసుకురమ్మని అడిగాము. ఇక్కడ మా ప్రభుత్వం వచ్చి, కేంద్రంలో యు.పి.ఎ. ప్రభుత్వం వచ్చిన తరువాత, ఇది తప్పనిసరిగా కావలసిన చట్టం, అవసరమైన చట్టం, ప్రతి పౌరునికీ అటువంటి అవకాశం ఇవ్వాలి, ప్రభుత్వంలో పూర్తి స్థాయి పారదర్శకత వుండాలని రైట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ యాక్ట్‌ను తీసుకు రావడం జరిగింది. రైట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ చట్టం ప్రకారం మీ ఇష్టం వచ్చింది అడగండి, ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా వుందని అన్నాను.

వారంటారు, రైట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ చట్టం సామాన్య పౌరులకు, మేము అసెంబ్లీలో సభ్యులం కాబట్టి, ప్రతిపక్ష సభ్యులం కాబట్టి, మేము అడిగితే మీరు ఫైల్స్ పెట్టాలని అంటున్నారు. అధ్యక్షా, చట్టం ముందు అందరూ సమానులే. సామాన్య పౌరులైనా, శాసన సభ్యులైనా, మంత్రులైనా, ముఖ్యమంత్రైనా అందరూ చట్టం ముందు సమానమే కాబట్టి వారికి ఏదో అధికారం ఎక్కువగా వుందని చూపించుకునే తపన తప్ప మరొకటి కానే కాదు. అధ్యక్షా, తమకు గుర్తుండే వుంటుంది. మరుసటి రోజు ఉదయం, అంటే బుధవారం ఈ సంఘటన జరిగితే, గురువారం సాయంత్రం దీనికి సంబంధించి ఫైల్స్ తీసుకొచ్చి డిటెయిల్డ్‌గా పరిశీలన చేయించిన తరువాత శుక్రవారం ఉదయం – ఆ రోజు బుష్ పర్యటన జరిగే కార్యక్రమం వుంది. ఆ రోజు ఉదయం వారు సభ ప్రారంభం కాగానే గొడవ మొదలు పెడితే నేను 8.45 గంటల ప్రాంతంలో లేచి ఇంటర్వీన్ అయి దీనికి సంబంధించిన ఫైల్స్‌ను పరిశీలన చేసాను.

ఆ పరిశీలన చేసిన మేరకు రు.1300 కోట్ల పై చిలుకు గల అంచనా రు.1700 కోట్లు కావడానికి గల కారణం, ఆయకట్టు రు.1.36 లక్షల ఎకరాల నుంచి 2.00 లక్షల ఎకరాలకు పెరిగింది, అందువల్ల పైపుల కెపాసిటీ పెరిగినందువల్ల పైపుల తిక్‌నెస్ కూడా పెరగవలసి వచ్చిందని నేను చెప్పి వెళ్లిపోయిన తరువాత, ఇంకా అరగంట కూడా తిరగకుండానే నేను హౌజ్‌లో చెప్పిన విషయాన్ని డిస్టార్ట్ చేసిన విషయాన్ని ఉదహరించదలచుకున్నాను. ఆ రోజు ఫలానా ఫలానా కారణాలవల్ల స్టీల్ ప్లేట్ తిక్‌నెస్ పెరగడం వల్ల కాని, లేక ఆయకట్ట పెరగడం వల్ల కాని – ఇటువంటి, 3, 4 కారణాల వల్ల ఒరిజినల్‌గా రు.900 కోట్లు చిల్లర అనుకున్నది పెరగడం జరిగింది. అది కూడా లైన్ ఎస్టిమేషన్ వరకే నని నేనంటే, దానిని కూడా డిస్టార్ట్ చేసారు.

నేను 10, 15 నిమిషాల సేపు మాట్లాడాను. దానికి దేవేందర్ గౌడ్‌గారు అదేరోజు మాట్లాడతారు, " అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అర్థగంటసేపు మాట్లాడారు " అంటారు. నేను మాట్లాడింది కేవలం 10, 15 నిమిషాల సేపు మాత్రమే. " ఆయన ఇంకా అనేక విషయాలు చెప్పారు, నేను అందులోకి పోదలచుకోలేదు. మా దగ్గర వున్న విషయం ఆయన తప్పుగా కోట్ చేసారు, కనీసం అదయినా కరెక్టని చెప్పుకోడానికి అధికారం మాకు లేదా ? స్టీల్ ధర రు.34,000. రు.1360 కోట్లలో రు.34000 కూడా వుంది. అది రు.1700 కోట్లు చేసినా కూడా అందులో రు.34000 కోట్లు కూడా వుంది. దీంట్లో ఏ డిఫరెన్సూ లేదు. చాలా ఘోరంగా వుంది. ఈ రు.1366 కోట్లు లాండ్ అక్విజిషన్ కార్యక్రమాలలో, ఆ అమౌంట్‌ను రు.1700 చేసిన కార్యక్రమంలో కాగితాల మీద ఫిగర్స్‌నే మార్చారు " అని మాట్లాడారు.

నేను అంతకు ముందు అదే రోజు హౌజ్‌లో మాట్లాడిన విషయాన్ని చాలా క్లియర్‌గా ప్లేట్ తిక్‌నెస్ గురించి అంటే, ఈయన స్టీల్ రేటు అని చెబుతాడు. ప్రతి చోటా ఇదే. ఏదో ఒక విధంగా హౌజ్‌ను తప్పుదారి పట్టించే పద్ధతి తప్ప మరొకటి కాదు. చంద్రబాబు నాయుడు గారు కూడా అదే పద్ధతులలో మాట్లాడారు. స్టీల్ ప్లేట్ తిక్‌నెస్ పెరగడం వల్ల, ఆయకట్ట పెరగడం వల్ల రేట్లు పెరిగాయని చెబితే, ఇదే హౌజ్‌లో మీ ముందరే, 48 గంటలు దాటక ముందే తప్పుడుగా కోట్ చేసారనే విషయం తేటతెల్లమవుతోంది. ఏ కొంచం దాచిపెట్టుకోవాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదు. నిన్న మీరు గమనించారు. ప్రతి విషయంలోనూ ఎంతో పారదర్శకంగా వుండాలని, ప్రతి ప్రాజక్ట్‌కూ సంబంధించి, ఎక్కడైనా ఏ తప్పులు జరిగినా, ఆ తప్పులు పది మందికీ తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రెస్‌ను దగ్గర పెట్టుకుని, నిన్న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ చేసిన రెవ్యూను మీరు గమనించారు. ఈ ప్రభుత్వం ఎంత పారదర్శకంగా వుందో కూడా మీరు గమనించారు.

మా ప్రభుత్వానికి సంబంధించి ఏ ఒక్కరు తప్పు చేసినా, ఆ తప్పు చేసిన వారిని దండిద్దాం, శిక్షిద్దాము, ఆ తప్పును రెక్టిఫై చేసుకునే ప్రయత్నం చేద్దాము, ఏ విధమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంటే, ఆ విధంగా చర్యలు తీసుకుందాం, ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నాం కాబట్టి, ఇటువంటి కార్యక్రమం చేస్తున్నపుడు ఏ కొంచం కూడా తప్పులు జరగకూడదనే ఉద్దేశ్యంతో వున్నాము, పూర్తి స్థాయి పారదర్శకతతో వుండాలనే చాలా గట్టిగా ప్రయత్నం చేస్తున్నాము. ప్రజలకు అల్టిమేట్‌గా

జరగవలసిన మేలు జరగాలి, తక్కువ ధరకు నాణ్యమైన పనులు జరగాలని కోరుతున్నాము. నిన్నా, మొన్నా కొంత పరిశీలన జరిగింది.

దేవాదుల ప్రాజక్ట్‌కు సంబంధించి ఫేజ్-1లో, 2003 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా, టెండర్లను పిలవడం జరిగింది. 2003 సంవత్సరంలో పెర్ టి.ఎం.సి.,లిఫ్ట్‌కు వారు పిలిచి ఫైనలైజ్ చేసిన టెండర్లలోని రే ట్లు, 2005వ సంవత్సరంలో శ్రీపాదసాగర్ ప్రాజక్ట్‌కు సంబంధించి పెర్ టి.ఎం.సి., లిఫ్ట్ రేట్ల కంటే ఎక్కువగా వున్నాయి. పెర్ టి.ఎం.సి., లిఫ్ట్ రేట్లు కాని, పెర్ యాకర్ కాస్ట్ కాని, కంపేర్ చేస్తే, అంతకు ముందు 2 సంవత్సరాలలో వారు ఫైనలైజ్ చేసిన దేవాదుల లిఫ్ట్ కంటే ఎక్కువగా వుందని అంటే దాని అర్థం ఏమిటి ? మేము మరింత ఎఫిషియంట్‌గా, చాలా పద్ధతిగా పనులు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము తప్ప మరొకటి కానే కాదని మీకు మనవి చేస్తున్నాను.
ఉ.11.40

మూడు రోజుల్లో రోశయ్యగారు చెప్పిన మేరకు, వారు మొదటి రోజు మీ దగ్గర డాక్యుమెంట్‌అని, కనీసం డాక్యుమెంట్‌ని అథెంటికేటెడ్ ఫోటోస్టాట్ డాక్యుమెంట్‌అని చెబితే ఎంక్వయిరీ చేస్తామని అంటే, అది ఇవ్వడానికి కూడా వెరచి భయపడ్డారు. ఇప్పటికీ వారు మాకు పంపించిన విషయాల్లో కూడా వారు ఏ మాత్రం అథింటికేటెడ్ డాక్యుమెంట్‌లో సంతకం పెట్టలేదు. వారు ఉన్నదున్నట్లు పంపించిన డాక్యుమెంట్. అథెంటికేటెడ్ డాక్యుమెంట్‌అని సంతకం పెట్టకుండా పంపించిన డాక్యుమెంట్‌ని కూడా తీసుకున్నాము. మా అంతట మేము వాలంటరీగా ఆఫర్ చేసినా, తీసుకున్నాము. రెండు, మూడు రోజులు దానిని పూర్తిగా విచారణ చేసి క్రింది నుండి పై వరకూ ఎవ రెవరి ప్రమేయం ఉందో అనేది గమనించి దాదాపు మొత్తం ఎంక్వయిరీ చేసి మళ్లీ తమ ముందుకు వస్తాము. దీనికి సంబంధించి పూర్తిగా చర్చకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నాను. ఈ రోజు వారు సభలో లేకున్నా చెప్పాము. రెండు మూడు రోజుల లోపల we will come before you and we will place a Statement. మిమ్మల్ను అనుమతి తీసుకుంటాము. తమద్వారా దయచేసి నేను కోరేదేమంటే, మాకు మాట్లాడడానికి అటువంటి అనుమతిని ఇప్పించండి, ప్రపంచం మొత్తానికి తెలియనివ్వండి. శ్రీపాదసాగర్‌లో అణు మేరకయినా తప్పు జరగలేదనే విషయం తెలియాలి. ఒకవేళ ఏ ఒక్క చిన్న ఉద్యోగిఅయినా, ఏదైనా పొరపాటు చేసినా దానిని కూడా చెబుతాము. ఇందులో ఏ మాత్రం దాచిపెట్టుకోవలసిన అవసరం లేదు. ఇంతా జరిగింది, కంప్యూటర్ లోడింగ్‌లో రెండు డాక్యుమెంట్స్ ఉన్నాయి. ఒక డాక్యుమెంట్ ఫిగర్ మరో డాక్యుమెంట్ ఫిగర్‌గా సూపరింటెండెంట్ ఇంజనీర్ లోడ్ చేసారని చెబుతున్నారు. ఆ విధంగా లేదు. అది తప్పుగా లోడ్ చేసింది వెంటనే విషయం తెలుసుకొని కరెక్ట్ చేసుకున్నారని చెబుతున్నారు. అటువంటి విషయాలు వివరంగా చెబుతాము. దేవాదుల, శ్రీపాదసాగర్ ప్రాజెక్టుల రేట్లు తేడాలు చెబుతాము. అన్ని రకాలుగా డీటేల్డ్ స్టేట్‌మెంట్ ఇస్తాము. మొత్తం రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ తెలుసుకునేట్లు బహిరంగ చర్చ జరగాలనేదే మా ఉద్దేశ్యం. మీరు చెప్పారు, మొన్నా, ఆ మొన్నటి రోజున, ఈ రోజున చెప్పారు. మూడు రోజులుగా అన్ని విధాలుగా చెప్పినా, మీ మాట కూడా వినరు. స్పీకర్‌గారిని ధిక్కరిస్తారు. బయటకు వెళతారు. They are holding the House to ransom. What sort of behaviour is this? హౌజ్‌లో

బ్లాక్‌మెయిల్ చేస్తారు. స్పీకర్‌ని బ్లాక్‌మెయిల్ చేస్తారు. వెల్‌లో వస్తారు. తమ చెవి దగ్గర వచ్చి గట్టిగా అరుస్తారు. ఇది ఏమి బిహేవియర్? మిమ్ములను, హౌజ్‌ని బెదిరిస్తారు. నూటికి నూరు పాళ్లు ఇదే. పనులు జరగకూడదనే ఉద్ధేశ్యం. ఆఫీసర్స్ వారి చుట్టూ చంకల్లో ఫైల్స్ పెట్టుకొని తిరగాలనేది వారి ఉద్ధేశ్యం. ఏ ఒక్క చోటా పనులు చేయకుండా పోతే, ఆఫీసర్స్ డీమారలైజ్ అయితే, ఈరాష్ట్రంలో మేము కూడా వారి విధంగా పనులు చేయకుండా ఉంటే చూసి సంతోషపడడానికి సిద్ధంగా ఉన్నారుతప్ప మరొకటి కాదు. ఈరోజు ' ఈనాడు ' పత్రికలో 60 శాతం, 40 శాతం అని ఒక క్యాప్షన్ ఉంది. కాంగ్రెస్, తెలుగుదేశం ఇద్దరూ కొన్ని ప్రాంతాలలో కలిసి పంచుకుంటున్నారు అన్నారు. ఏదైనా ఎవిడెన్స్, మరొకటి ఉంటే ఎంక్వయిరీకి సిద్ధం. వారి వద్ద అలా ఉంటే చెప్పమనండి. మేము ఎంక్వయిరీ చేయిస్తాము. పేపర్లో ప్రజాప్రతినిధుల పేర్లు చెబితే దానికి కూడా సిద్ధమే. ఏ విధమైన పేర్లు లేకుండా మొత్తం సిస్టంని డీమారలైజ్ చేసే కార్యక్రమం. అన్ని క్వశ్చన్ మార్క్స్ వేసి ఎవరు అన్యాయం చేశారో ఎవరు ఏది చేశారో కేవలం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం ఎవరు చేసినా తప్పే. ఏ ఒక్క చోటైనా ఎవిడెన్స్ ఉంటే let the evidence come in black and white. ఫలానా వారు ఫలానా చోట డబ్బు తిన్నారని చెప్పమనండి. We are ready to get it enquired. కానీ, కేవలం సిస్టంని నాశనం చేసే విధంగా ప్రయత్నం చేసే పద్ధతి కాదు. ఈ రోజు నేను ఆశ్చర్య పడ్డాను. ఒకవైపు ఈనాడు పత్రికలో ఏదో జరిగిపోయిందని వ్రాశారు. ఆంధ్ర జ్యోతి పత్రికలో మరొక్క పెద్ద కథనం వచ్చింది. ఇందులో ఏ మాత్రం న్యాయాలు, రుజువులు లేవు. దేవాదుల కంపేర్ చేసుకున్నా, శ్రీపాదసాగర్ కాస్ట్ తక్కువని అన్నారు. కొంత మార్పుగా రాసారు. వారు కూడా అప్పుడప్పుడు అలా వ్రాస్తుంటారు. నేను వారి జోలికి వెళ్లడం లేదు. తమ ద్వారా మనవిచేసేదేమంటే, మాకు ఏ కొంచెమూ దాచిపెట్టవలసిన అవసరం లేదు. ఆ ఉద్ధేశ్యమూ లేదు. ఇప్పటికే మా స్థాయిలో ఉన్న ఫైల్స్‌ని పూర్తిగా పరిశీలన చేసాను. దీనితో సంబంధం ఉన్న క్రింది స్థాయి ఇంజనీరు దగ్గర నుండి అందరి స్టేట్‌మెంట్ తీసుకోమని చెప్పాను. రాబోయే రెండు, మూడు రోజుల్లో ఈ కార్యక్రమం పూర్తవుతుంది. మేము స్టేట్‌మెంట్‌తో ముందుకువస్తాము. On behalf of the Government, I am requesting you to allow us a fair discussion at the earliest possible time. మొత్తం రాష్ట్రానికి తెలియవలసిన అవసరం ఉంది. ఈనాడు రాష్ట్రంలో మేము చేస్తున్న మంచి పనులకు అదే పనిగా, కేవలం ప్రతిపక్ష పార్టీగా ఉంటూ, గత 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు ఏదో ఒక విధంగా మేము చేస్తున్న మంచి కార్యక్రమాలు జరగకుండా అడ్డు పెట్టడానికి వీరు చేస్తున్న పూర్తి స్థాయి ప్రయత్నాలు, రాష్ట్రంలో ప్రతీ వ్యక్తి తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇది ఓపెన్‌గా డిస్‌కస్ చేద్దాము. ఆ చర్చకు వీలైనంత త్వరలో అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ధన్యవాదాలు.

MR. SPEAKER: The request will be examined and I will come back to the House on it.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము
## రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలును గురించి

శ్రీ ఎస్. ఉదయభాను: ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈపథకం తీసుకురావడం జరిగింది. కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య కూటమి యు.పి.ఏ., ఛైర్మన్ శ్రీమతి సోనియా గాంధిగారి ఆశయాలు, ఆకాంక్షల మేరకు గ్రామీణ ప్రాంతాలలో సరైన ఉపాధి కల్పించాలి, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద కూలీలకు, పేద వర్గాల వారికి , గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అట్టడుగు వర్గాల వారికి సరైన ఉపాధి కల్పించాలనే మంచి ఆశయంతో ఈ పథక న్ని రూపొందించారు. ఇది ఫిబ్రవరి రెండున అనంతపురం జిల్లా పళ్లపల్లి గ్రామంలో గ్రామస్థుల సాక్షిగా శ్రీమతి సోనియా గాంధిగారు, మన ప్రధానమంత్రి మన్‌మోహన్ సింగ్‌గారూ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారి సమక్షంలో ఈ పథకం ఎంతో

ప్రాధాన్యతతో ప్రారంభించారు. ఇది భారతదేశంలో 200 జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రారంభించి మన రాష్ట్రంలో మొట్టమొదటగా 8 జిల్లాలవరకూ మనకు ఇచ్చారు. తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి కోర్కె మేరకు మరో 5 జిల్లాలు కలిసి 13 జిల్లాల్లో ఈగ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రింద కు తీసుకువచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పరిపాలనలో ఆ రోజు పెల్లెల్లో పేదలు, కూలీలు, కార్మికులు ఉపాధికి కరువై వారున్న గ్రామాలు వదిలి బయట ప్రాంతాలకు వెళ్లడం, సరైన ఉపాధి దొరకక అనేక మంది ఆకలి చావులు, ఆత్మహత్యలకు గురైన సంగతి అందరికి తెలుసు. దానిని అధిగమించడం కోసం ఆ రోజు సిఎల్పి, నాయకులు, ఈనాటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు పాదయాత్ర పేరుతో సుదీర్ఘంగా ప్రయాణం చేసి రాష్ట్ర ప్రజలు కరువు కాటకాలకు బలైన వారిని, ఈ కరువు రక్కసిలోని ప్రజానీకాన్ని కలిసి వారికి ఊరట కల్పించడం కోసం పాదయాత్ర చేశారు.

ఉ.11.50

ఏ ఏ జిల్లాల్లో కరువు పీడితులు ఉన్నారో, వారికి ఏ విధంగానైనా ఉపాధి అవ కాశాలు కల్పించాలన్న ఒక సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. మన ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు కరువు రక్కసి బారినుండి, కరువు కోరల్లో చిక్కుకొన్న వారికి శాశ్వతమైన పథకాలు అందించాలని మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని 13 జిల్లాలను ఎంపిక చేసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 2006-07వ సంవత్సరానికి గాను రూ.900 కోట్లు బడ్జెటు కేటాయించగా, దాంట్లో ఆంధ్ర ప్రదేశ్ వాటాగా రూ.90 కోట్లు ఖర్చు చేసి ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. గ్రామాల్లో గ్రామసభలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఎవరికైతే, ఉపాధి కావాలో, వారికి సంవత్సర కాలంలో కనీసం వంద రోజులైనా పని కల్పించాలని చేస్తున్నారు. గ్రామాలు, గ్రామ సభల ద్వారా ఎంపిక కాబడ్డ వీరికి జాబ్ కార్డులను ఇవ్వడం వల్ల సాంకేతికపరమైన ఇబ్బందులు కలగవు. వారు ఈ కార్యక్రమం ద్వారా పనులు చేసుకోవచ్చు. 'ఉపాధి హామీ పథకం' క్రింద చేసే పనులు, నీటి సంరక్షణ, నీటి వాడకంలో పొదుపు, శాశ్వత కరువు నివారణ పథకంలో భాగంగా మొక్కలు నాటడం, సామాజిక అడవుల పెంపకం, గ్రామాల్లో చిన్న చిన్న చెరువులు, కుంటల నిర్మాణం, ఇప్పటికే నీరు ఉన్న వాటికి పూడికలు తీయడం, షెడ్యూల్డు కులాలు, తరగతులకు సంబంధించిన వారి పొలాల్లో అభివృద్ధికి సంబంధించిన పనులు, గ్రామీణ మంచినీటి ట్యాంకుల నిర్మాణం, వాటిని పరిశుభ్రం చేసే పనులు, గ్రామాల్లో భూములు అభివృ ద్ధి చేసే పని కల్పించడం వంటివి ఉన్నాయి. శాశ్వత వరద నివారణ పథకంలో భాగంగా డ్రైనేజీ కాలువలు, మరమ్మత్తులు, పూడిక తీయడం, గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ, మట్టి రోడ్డుల నిర్మాణం, అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించిన తరువాత, కేంద్రం నోటూఫై చేసే ఏ ఇతర పథకం పనులైనా ఉపాధి హామీ పథకంలో చేర్చారు. వీటి వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని వారు, పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా, ఆత్మహాత్యలు జరుపుకోకుండా, శాశ్వతమైన ఉపాధి కల్పించడానికి సంవత్సరంలో కనీసం వందరోజుల పని కల్పించడానికి దీన్ని రూపొందించడం జరిగింది. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందుకే ప్రజలు కాంగ్రేస్‌కు పట్టం కట్టారు. వడి వడిగా హరితాంధ్రప్రదేశ్‌ని తీసుకురావడానికి, మన రాష్ట్రాన్ని అన్ని రం గాల్లో ముందుకు తీసుకువెళ్లడానికి సం పూర్ణ ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తోంది. గాడితప్పిన గ్రామీణ

ఆర్థిక వ్యవస్థని సరిదిద్ది, ఒక చక్కని రూపకల్పన చేసి, గ్రామీణాభివృద్ధి జరిగే విధంగా, రాష్ట్రాన్ని త్వరితగతిన హరితాంధ్ర ప్రదేశ్‌గా మార్చాలన్న సంకల్పంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ముందుకు వెళుతున్నందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గ్రామాల్లోని కూలీలు, పనులు కావాలని దేహీ అని అధికారులను అడగకుండానే వారి కోసం కనీసం వంద రోజులు ఏ ఏ పనులు కల్పించాలని ఆలోచించి ప్రభుత్వం చేస్తోంది.

(అంతరాయం)

## సభా కార్యక్రమము

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :- అధ్యక్షా, అసెంబ్లీ ప్రెమిసెస్‌లో సస్పెండ్ అయిన వారు మైక్ తీసుకొని మాట్లాడుతున్నారు.

Mr.Speaker : Yes. Action would be taken on them. Already instructed the concerned.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- ఎవరిపైన యాక్షన్ తీసుకొంటున్నారు.?

MR.SPEAKER : I will examine

(అంతరాయం)

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- మార్షల్‌పైన యాక్షన్ తీసుకోవాలి. కన్‌సర్న్డ్ వారి పైనా తీసుకోవాలి.

(మైక్ లేదు.)

MR.SPEAKER : Yes

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, నేను చెప్పే అంశం రికార్డ్స్ లోకి వెళ్లాలి. నేను 1978వ సంవత్సరం నుండి అనేక పర్యాయాలు ఈ శాసనసభకు ఎన్నికయ్యాను. అనేక పర్యాయాలు ప్రభుత్వం నుండి సమాధానాన్ని రాబట్టడం కోసం విఫలమై సభ నుండి బయటకు పంపించివేయబడ్డాము. 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన (చంద్రబాబునాయుడు) శాసనసభలో అనేక రూల్స్ ని ఫ్రేమ్ చేశారు. రామకృష్ణుడు గారు సభాపతిగా ఉన్న సమయంలో ఎథిక్స్ కమిటీ ద్వారా పోడియం వద్దకు వెళ్లకుండా రెడ్ మార్కింగ్

(లక్ష్మణరేఖ) పెట్టించారు. ఇవి చంద్రబాబునాయుడు గార్కి కూడా తెలుసు. నేడు వారు (తెలుగుదేశం) సభ నుండి సస్పెండ్ కాబడి, బయటకు పోయి, శాసనసభ ఆవరణలో మైక్స్ వినియోగించుకొని ప్రసంగాలు చేస్తున్నారు. శాసనససభ విషయాల్లో అంత అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారే ఈ విధంగా మైక్స్ వినియోగించి మాట్లాడం ఏ విధంగా ఉంటుంది. అసెంబ్లీలో ఇంటెలిజన్స్ వ్యవస్థ ద్వారా ప్రతి నిమిష నిమిషం పర్యవేక్షిస్తుంటారు. మార్షల్స్ ఉన్నారు. వారు నిద్రపోతున్నారా? మీరు సభాపతిగా ఇక్కడ ఉన్నారు. ఇక్కడ నుండి లేచి వెళ్లి మీరు చూడలేరు కదా. నేను మనవి చేసేదేమంటే, మీరు యాక్షన్ తీసుకొంటానని అనడం కాదు. సస్పెండ్ చేయాలి. ఈ విషయంలో చం ద్రబాబునాయుడు గారిపై ఏమి చర్యలు తీసుకోవాలో కూడా ఆలోచించి, యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- శాసనసభ లోపల, బయట ఏవిధమైన ప్రాక్టీసెస్ పాటించి, పద్ధతిగా ఉండాలన్న దానిపై రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ చాలా స్పష్టంగా ఉన్నాయి. దానిపైన If any violation is there, it will be enquired into and action would be taken.

శ్రీ పి.జనార్ధనరెడ్డి :- వారు బయట ఇంకా మాట్లాడుతున్నారు.

MR. SPEAKER : I have already directed.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము(కొనసాగింపు) రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలును గురించి

శ్రీ ఎస్. ఉదయభాను :- ఈ ప్రభుత్వం తీసుకొన్న చారిత్రాత్మక నిర్ణయాల్లో ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాబోయే కాలంలో నభూతోనభవిష్యతి అన్న చందంగా మిగిలిపోతుంది. రాష్ట్రంలో గ్రామీణ పేద వర్గాల వారు అన్నమోరామచంద్రా అంటూ వలస వెళ్లకుండా ఉన్న ఊళ్లలోనే పనులు కల్పించాలన్నదే ఈ ప్రభుత్వ ముఖ్యోద్దేశం. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు శ్రీమతి ఇందిరా గాంధీ గారంటే ఎంతో ప్రత్యేకమైన అభిమానం ఉంది. రాష్ట్ర ప్రజల హృదయాల్లో ఆమె శాశ్వతమైన స్థానం సంపాదించుకొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోసమే కాంగ్రేస్ పార్టీని గెలిపించారు. అదే ప్రఘాఢ విశ్వాసంతో ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారి చొరవ వల్ల ఈ పథకాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రారంభించడానికి యు.పి.ఏ. ఛైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారు అలాగే ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారు రాష్ట్రానికి వచ్చి ప్రారంభించారని తెలియజేస్తున్నాను. ఈ పథకంలో పారదర్శకతను తప్పని సరిగా విధిగా పాటించాలి. పారదర్శకత ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టులా పనిచేస్తుంది. గత తెలుగుదేశం హయాంలో 'పనికి ఆహార పథకం' లో బియ్యం ఏ విధంగా దుర్వినియోగమయ్యిందో అందరికీ తెలుసు. ఈ పథకం ద్వారా వెళ్లిన కోట్లాది రూపాయల విలువ చేసే బియ్యం యొక్క లెక్కలు నేటికీ తేలకుండా ఉన్నాయి. ప్రభుత్వ ఆడిటర్స్ కూడా ఏ జిల్లాలో ఎంతెంత బియ్యం అక్రమంగా తరలించబడిందో ప్రభుత్వ లెక్కలను బట్టి తెలిసింది. అటువంటి విషయాలు ఈ ఉపాధి హామీ పథకం లో జరుగకుండా చూడాలి. గ్రామీణ ప్రాంతాలలో

ఉన్న అట్టడుగువర్గాల వారికి చెందేట్లు దీనిని పూర్తి స్థాయిలో తీసుకు వెళ్లడానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థని చక్కని మార్గంలో పెట్టడానికి మనందరం కృషి చేయాలి.

మ.12.00

గతంలో ఉపాధి కల్పించడం కోసం పథకాలు చాలా వరకు జరిగినాయి. అయితే పథకాలు సరిగా అందక పూర్తిగా నీరుకారిపోయిన విషయం . గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడం మూలంగానే అనేక మంది కూలీలు వలస వెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పనులు సరిగా జరగక ప్రభుత్వం వ్యవసాయానికి సరిగా గుర్తింపు ఇవ్వకపోవడం మూలంగానే ఆ విధంగా జరిగింది. అవి అన్నీ కూడా రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రలో గుర్తించిన మీదటే రూపొందించారు. ఇవాళ వ్యవసాయ రంగానికి పూర్వవైభవం తీసుకురావడం కోసం జలయజ్ఞం ద్వారా వ్యవసాయాన్ని ఇంకా మనం ముందుకు తీసుకొనివెళుతున్నాము. వ్యవసాయ రంగం ఒక ప్రక్క మరొక ప్రక్క గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉన్నాయి. ఈ రెండు పథకాలు గ్రామీణ ప్రాంతానికి వెళితే తప్పకుండా వ్యవసాయ కూలీలు ఆర్థికంగా పరిపుష్టి అవడానికి చక్కగా వున్నది. ఈ 13 జిల్లాలే కాకుండా నెక్స్టు ఫేజ్‌లో మిగతా జిల్లాలో వర్తింప చేసి శాశ్వతంగా గ్రామీణ ప్రాంతాలలో ఉండే విధంగా చేస్తే ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో మహబూబ్‌నగర్ జిల్లా, నిజామాబాదు జిల్లాల నుంచి ఆంధ్ర ప్రాంతానికి వలస వెళ్లడం ఇవ్వాల్టికి జరుగుతావున్నది. దానిని పూర్తిగా నిరోధించాలి. వలసల మూలంగా లారీల్లో కూలీలు ప్రయాణం చేస్తు నప్పుడు వందలాదిమంది వ్యవసాయ కూలీలు చనిపోవడం జరుగుతున్నది. ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర భవిష్యత్తును తీర్చి దిద్ది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసే విధంగా తప్పకుండా రూపకల్పన చేయాలి. గ్రామసభల్లో నిర్దేశించిన పనులు తూచ తప్పకుండా అమలు జరిగే విధంగా అక్కడ ఉన్న అధికారులు సరిపోకపోతే వేరే డిపార్టుమెంటు అధికారులను వేసి బడుగువర్గాల కూలీలకు అన్ని సదుపాయలు కల్పించాలి. ఈ పథక ం క్రింద చేసే పనులు యంత్రాలు వాడకూడదని చెప్పారు. యంత్రాలే కాకుండా ఈ పనులు కాంట్రాక్టర్సుకు ఇవ్వకూడదని నిర్దేశించారు. ఒక ప్రక్క మిషనరీ, మరొక ప్రక్క కాంట్రాక్టు వ్యవ స్థని దరిదాపుల్లో రాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రజాప్రతినిధులు దీనిలో జోక్యం చేసుకోకుండా కట్టుదిట్ట ం చేస్తే ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిజంగా శ్రీమతి సోనియాగాందీగారి ఆశలు అద్దంపట్టే విధంగా దీనిని రూపొందించాలి. దీనిని పూర్తిగా విజయవంతం చేస్తే ఈ రాష్ట్రానికి పేరుప్రతిష్టలే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా మనం పట్టించేసే వాళ్లం అవుతాము. ఇదే శాసన సభలో గవర్నర్ ప్రసంగం మీద ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు మా లాంటి శాసన సభ్యులకు ఎంతో స్ఫూర్తినిస్తాయి అది ఏమంటే కాకిలా కలకాలం బ్రతకాలని లేదు, ఎల్లకాలం అధికారంలో ఉండాలని లేదు. కాని అధికారం ఉన్న కాలంలో ప్రజలకు మనం ఏ విధమైన మేలు చేశాము అన్నది ప్రతి వారు ఆలోచించాలి. ఆ రోజు రాజశేఖరరెడ్డిగారు గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞతలు తెలి పే తీర్మానం పై మాట్లాడిన సందర్భంలో చెప్పిన మాటలను తప్పకుండా ప్రతిఒక శాసన సభ్యుడు అమలు చేసే విధంగా పేద వర్గాలకు మేలు

జరిగే విధంగా తీసుకొని వెళితే తప్పకుండా విజయవంతం అయితీరుతుంది. గ్రామీణ ఆర్థిక రంగానికి కావలసిన ఆర్థిక నిపుణులు, ఉపాధిరంగంలో మెళకు వలు చెప్పగల్గే మేధావులు ఇతర రంగాలకు చెందిన పలుపురు ప్రముఖులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరమే కేంద్ర ప్రభుత్వం పగడ్బందిగా రూపొందించారు. ఈ చట్టంలో ఉపాధి కల్పించడానికి ఏ ఏ పనులు చేపట్టాలో స్పష్టంగా నిర్ద్ేశించారు. ఈ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా చేపట్టవలసిన పనులు స్పష్టంగా నిర్దేశించారు. నీటి సంరక్షణ, చెట్లపెంపకం, కరువు ఎదుర్కొనే పనులు కూడా వీటిలో సూచించారు. కాబట్టి ఇవి అన్ని కూడా గ్రామీణ ప్రాంతాలలో తప్పనిసరిగా అవసరం . ఎంతో మహత్తరమైన ఆశయంతో టి రూపొందించిన ఈపథకం స్త్రీ , పురుషులకు సమానమైన వేతనం ఇవ్వనున్నారు. వారికి 80 రూపాయలు వేతనం ఇస్తూ 15 రోజుల్లో పని కల్పించాలి, 15 రోజుల్లో అక్కడ ఉన్న అధికారులు పనికల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వమని చెప్పి స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులు పాల్గొని దానిని విజయవంతం అయ్యేటట్లు చూడాలి. ఈ పథకం అమలువల్ల గ్రామాల్లో ఉపాధి లభించడంతోటు పల్లెల అబివృద్ధి పనులు చేపట్టడానికి అవకాశం గ్రామాలు చేసుకున్న అదృష్టంగా భావించవచ్చు. భారతదేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని పూజ్య మహాత్మాగాంధీగారు అన్నారు. ఇవా ళ గ్రామీణ ప్రాంతాలలో నూటికి 70 శాతం మంది వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉన్నారు.గ్రామీణ నిరుపేదల ఉపాధి కోసం 90 0 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ పథకం క్రింద 13 జిల్లాలను తీసుకున్నారు. దీనికి 2,3 సూచనలు మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఈజాబ్ కార్డు అనేది ఎవరి ద్వారా ఎప్పుటిలోపల పంపిణి చేస్తారు? ఈ పనులు ఏప్రియల్ మొదటి తారీఖు నుంచి ప్రారంభిస్తారా మరో తారీఖున ప్రారంభిస్తారా స్పష్టంగా తెలియచేయాలి. పేదల అభ్యున్నతికి దారిద్ర్య రేఖకు దిగువున వున్న వారిని ఆదుకోడానికి రూపొందించిన పథకం, పేదల సంఖ్యలో అనుమానాలు ఉన్నాయి. పేదల సంఖ్య ఎంతశాతం ఉన్నది కేంద్ర ప్రభుత్వం ఒక అంకె చెబుతున్నారు. రెవెన్యూ డిపార్టుమెంటు ఒక ఫిగర్ చెబుతున్నారు, వుమన్ అండ్ చైల్డు డిపార్టుమెంటు వారు ఒకఫిగర్ చెబుతున్నారు. పేద వర్గాలు ఎంత శాతం ఉన్నారో స్పష్టతలేదు. ఒక్కొక డిపార్టుమెంటు ఒక రేషియో ఇస్తున్నారు. తెల్లకార్డు పంపిణీ జరుగుతుంది. తెల్లకార్డు ఉన్న ప్రతి వారు కూడా ఏది వారు అనేది మనం కనుక్కోవాలి ఇవి అన్ని అమలు జరిగేటట్టు చూస్తే ఈ పథకం పూర్తిగా విజయవంతం అవుతుంది. కేంద్ర ప్రభుత్వ పేదల లెక్కలు, రాష్ట్ర ప్రభుత్వ పేదల లెక్కలు తేడా చెప్పాలి. ఈ పథకం అమలు గురించి మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఇప్పటికే చాలా మంది వలస వెళ్లిపోయారు. సంవత్సరానికి ఒకసారి సంక్రాతి పండుగకో, దసరా పండుగకో వారి స్వస్థాలాలకు వెళుతున్నారు.
మ.12.10

ఏ జిల్లాలో, ఏ గ్రామంలో ఎవరు వలసలు వెళ్లారనే లెక్కలు తీసుకుని ఆ వలసలు వెళ్లినవారిని తిరిగి స్వస్థలానికి రప్పించి వారికి జాబ్‌కార్డ్స్ ఇప్పించి వారికి ఉపాధి హామీ కల్పిస్తే ఈ పథకం పూర్తిగా విజయవంతం అవుతుంది. ఇది చేయాలని కోరుతున్నాను. 13 జిల్లాలకు మాత్రమే పరిమితమైన ఈ పథకం మిగిలిన అన్ని జిల్లాలకు విస్తరింపచేయాలి. ముఖ్యమంత్రిగారు చొరవతీసుకుని మిగిలిన జిల్లాలకు కూడా అవకాశం ఇవ్వాలి. ఇటువంటి పథకాలను చిత్తశుద్ధితో కృషిచేస్తే తప్ప అమలు సాధ్యం

కాదు. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి సందేహం లేదు. అప్పుడు మాత్రమే ఈ పథకంయొక్క ఫలాలు పేదవారికి దక్కి వారి జీవితాలలో వెలుగులు చిగురిస్తాయి.

పథకం అమలులో నిమగ్నమైన ప్రభుత్వ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటను ఉదహరించదలచుకున్నాను. "ఉద్యోగులు అంతా తమకు జీతంగా ఇచ్చే ప్రతి రూపాయి ప్రజలు చెల్లించే పన్నుల రూపంలో వస్తుంది కనుక ప్రతి చర్యా ప్రజల ప్రయోజనాలకు తగినట్లుగా ఉండాలనేది నా తపన." ముఖ్యమంత్రిగారి తపనను ఉద్యోగస్తులు అర్ధంచేసుకుని ఈ పథకం అమలులో చిత్తశుద్ధితో కృషిచేసి పేదలకు అండగా ఉండాలని, రాష్ట్రప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని కోరుతున్నాను. ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం నూటికి నూరుశాతం అమలుజరిపి ప్రక్క రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి హామీ పథకం క్రింద ఎంతోమంది పేదలు ఆర్థిక పరిపుష్టి సాధించారని, ఆంధ్రరాష్ట్రంలో ఏవిధంగా పనులు జరుగుతున్నాయో ఆవిధంగా తమ రాష్ట్రాలలో కూడా జరగాలని కోరుకునేంత ఆదర్శవంతంగా పథకం అమలుజరగాలి. ముఖ్యంగా వలసలు వెళ్లినవారిని తిరిగి స్వస్థలాకు తెప్పించి ఉపాధి కల్పనకు కృషిచేసినట్లయితే అది స్టేట్‌లో ఒక రికార్డ్ అవుతుంది. ఆవిధంగా వలసలు వెళ్లినవారు వేలమంది, లక్షలమంది ఉన్నారు. నాకు తెలిసి ఒక్కొక్క స్టోన్ క్రషర్ యూనిట్‌లో వందమంది, రెండు వందలమంది తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలనుండి వలసలువచ్చి పనిచేస్తున్నారు. వారు సంవత్సరానికి ఒకటి, రెండుసార్లు మాత్రమే స్వస్థలాలకు వస్తుంటారు. వారందరినీ తమతమ స్వస్థలాలకు తెప్పించి వారికి సంవత్సరంలో 100 రోజులకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేయాలి. వ్యవసాయపు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి కాబట్టి మిగిలిన రోజుల్లో వారు తమంతట తామే పనులు చూసుకోవటానికి అవకాశం ఉన్నది. జలయజ్ఞంలో భాగంగా 60 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుంది కాబట్టి అందరికీ పనులు దొరకటానికి అవకాశం ఉన్నది. మొత్తం 23 జిల్లాల్లో ఈ ఉపాధి హామి పథకాన్ని అమలుచేయాలని, అదేవిధంగా పేదరికంతో పనులు దొరకక వేరే ప్రాంతాలకు వలస వెళ్లినవారిని వెనక్కురప్పించి వారికి పనులు కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, ఉదయభానుగారు సుదీర్ఘమైన ఉపన్యాసంలో నేను చేయవలసిన పనిని వారు చేసేశారు. ఈ కార్యక్రమంగురించి వారు ఇంత బాగా అవగాహన చేసుకున్నందుకు వారిని నేను అభినందిస్తున్నాను. వారి జిల్లాలో ఈ స్కీమ్ లేనప్పటికీ వారు చాలా చక్కగా ఈ స్కీమ్‌ను అవగాహన చేసుకున్నారు. ఒక్కసారి ఈ పథకం పూర్వాపరాలను మొత్తం ఈ హౌస్‌కే కాదు రాష్ట్ర ప్రజానీకానికి అందరికీ తెలియచేయదలచుకున్నాను. ఇది మామూలు స్కీమ్ కాదు. ఇదే దేశం మొత్తంలో చేపట్టబడుతున్న స్కీమ్.

ఈ ఉపాధి హామీ పథకం ఓవర్‌నైట్‌లో ఆలోచనచేసిన స్కీమ్ కాదు. దీనివెనుక కాంగ్రెస్‌యొక్క కమిట్‌మెంట్ ఉన్నది. కాంగ్రెస్‌పార్టీ నాయకత్వంయొక్క కమిట్‌మెంట్ ఉందనే మాట నేను ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. Activities of the Chief Minister of Andhra Pradesh వలననే ఇటువంటి స్కీమ్ వచ్చిందని నేను ధైర్యంగా చెబుతున్నాను. జలయజ్ఞంద్వారా రైతులకే కాదు,

రైతుకూలీలకు కూడా గ్రామీణ ప్రాంతాలలో గత రెండు సంవత్సరాలుగా యాక్టివిటీస్ పెంచారు. ఖచ్చితంగా ఇది కేంద్రప్రభుత్వానికి స్పిరిట్ ఇచ్చిందని విశ్వసించేవారిలో నేను ఒకరిని. ఆర్థికంగా అట్టడుగున ఉన్న ప్రజలకు ఉద్దేశించబడిన పథకం ఇది. దీనికి కుల, మత భేదాలు లేవు. పొట్టచేతపట్టుకుని తిండికి అల్లాడుతున్న ప్రతి ఒక్కరికీ ఈ ఉపాధి హామీ పథకంద్వారా ఒక కుటుంబానికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించే కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం ఈనాడు ఏర్పాటుచేయటం జరిగింది. దేశం మొత్తంలో 250 జిల్లాలను ఎంచుకోగా మన ముఖ్యమంత్రిగారి చొరవవలన మన రాష్ట్రంలో 13 జిల్లాలు ఎంపికచేయబడ్డాయి. ఈ పరిస్థితుల్లో ఈనాడు మిగతా జిల్లాలు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా ఖచ్చితంగా రానున్న 2, 3 సంవత్సరాలలో దీని పరిధిలోకి తీసుకువచ్చే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందనే హామీ ఇదివరకే ముఖ్యమంత్రిగారు ఇచ్చిన విషయం మీ అందరకు తెలుసు. ఈరోజు రాష్ట్రంలో ఏమేమి కార్యక్రమాలు సాగుతున్నాయో మీ అందరకు తెలుసు. జలయజ్ఞం పేరిట బ్రహ్మాండమైన ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ జరుగుతున్నాయి. నిన్నటిరోజున అలీసాగర్‌గురించి కోస్మియా అనే మారుమూల గ్రామంలో 17 ప్రాజెక్టులగురించి 15 మంది కలెక్టర్‌లను, వివిధ శాఖాధికారులను అక్కడకు రప్పించి ఎంతో బ్రహ్మాండమైన సమీక్ష జరిపారు. ఆ సమీక్ష అక్కడ జరపటంవలన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రిగారికి ఉన్న సీరియస్‌నెస్ మాత్రమేకాకుండా లక్షలాది ఎకరాల భూమిని సాగులోకి తీసుకురావటానికి గట్టిగా ప్రయత్నాలు జరుగుతున్న విషయం అధికారులకు, ప్రజలకు, రాష్ట్రానికే కాకుండా యావత్ దేశానికి మరొక్కమారు తెలియచెప్పటం అయినది.

ఈనాడు జిల్లాలనుండి మనం వింటున్నాము. మహబూబ్‌నగర్, అనంతపురంవంటి వెనుకబడిన జిల్లాలనుండి లక్షలాదిమంది ప్రజలు వలసలు పోతున్నారు. వలసలు రెండు రకాలుగా ఉన్నాయి. పొట్టచేతపట్టుకుని ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక వలసలు పోవటం ఒక రకంకాగా బెటర్ ఎంప్లాయ్‌మెంట్ కోసం వలసలు పోవటం రెండవ రకం. ఇక్కడ పని ఉన్నప్పటికీ బెటర్ ఎంప్లాయ్‌మెంట్ కోసం వేరే ప్రాంతాలకు వలసలుపోయే వారితో ఎటువంటి ఇబ్బందిలేదు. ఇక్కడ పనిలేనందున ఆవేదనతో పస్తులు ఉండి ఆకలి చావులు చావటానికి సిద్ధమైనవారికి పని కల్పించటం ప్రభుత్వంయొక్క బాధ్యతగా భావించి ఈ చట్టం తీసుకురావటం జరిగింది. కేంద్రప్రభుత్వం చట్టం చేసిన 6 నెలల్లో రాష్ట్రాలన్నీ ఈ చట్టాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, డిఫరెంట్ వాక్స్ ఆఫ్ లైఫ్‌కు సంబంధించిన ప్రజానీకంతో సంప్రదింపులు జరిపి రాష్ట్రంయొక్క స్కీమ్‌ను తయారుచేయమన్నప్పుడు మన రాష్ట్రం ముందుండి ఆ కార్యక్రమం చేయటం జరిగింది. మన అధికారులేకాక నేను కూడా సాధ్యమైనన్ని జిల్లాలు తిరిగాను. శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులేకాకుండా ఎమ్.పి.పి., జడ్.పి.పి. అధ్యక్షులు, సర్పంచ్‌లువంటి వారందరితో చర్చలు సాగించి, ఎన్.జి.ఓ.లు, నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్‌కు సంబంధించినవారితో సంప్రదించిన తరువాత ఒక బ్రహ్మాండమైన స్కీమ్ తయారుచేసి దానిని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ పరిశీలించి ఆ తరువాత రాష్ట్రప్రభుత్వంయొక్క ఆమోదం కేబినెట్‌ద్వారా తీసుకుని ఈ స్కీమ్‌ను మొదలుపెట్టాము. ఫిబ్రవరి 2వ తేదీనాడు కేంద్రప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఈ కార్యక్రమం లాంఛ్ చేసిన ఘనత రాష్ట్రాలలో కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే దక్కుతుంది. రాజశేఖరరెడ్డిగారి నాయకత్వాన బ్రహ్మాండమైన ఈ స్కీమ్‌ను తయారుచేయటం జరిగింది. ఈ స్కీమ్‌ను ఇతర రాష్ట్రాలు కూడా ఉదాహరణగా తీసుకుంటున్నాయి.

ఈ స్కీమ్‌ను లాంచ్ చేసేందుకై ప్రధానమంత్రిగారిని రాష్ట్రానికి పిలవటానికి ముఖ్యమంత్రిగారు వెనుకంజవేశారు. జనవరి నెలలో ప్రధానమంత్రిగారు, సోనియాగాంధీగారు మూడుమార్లు రాష్ట్రానికి వచ్చారు, మరొక్కమారు వారిని పిలవటం న్యాయంకాదని అన్నప్పుడు వారికి వారే ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమం చేపడదామని చెప్పి అనంతపురం జిల్లాలో ఈ స్కీమ్ లాంచ్ చేయటం అందరూ అభినందించదగిన విషయం. రాష్ట్రప్రభుత్వంపైన కేంద్రప్రభుత్వానికి, యు.పి.ఎ. ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారికి ఉన్న విశ్వాసాన్ని ఈ సందర్భంగా గర్వంగా చెప్పదలచుకున్నాను.
మ.12.20

బండ్లపల్లిలో ఫిబ్రవరి రెండున లాంచ్ చేశాము. ఇటీవల ఒక న్యూస్ పేపర్లో వచ్చింది. ఏమనంటే..... ఆ నాడు ప్రారంభం చేశారు కాని ఆ తరువాత ఎవరికి కూడా అక్కడ పనులు ఇవ్వడం లేదని, మళ్లీ వలసలు పోయేవారు పోతూనే వున్నారని ఒక పత్రికలో వచ్చింది. దానిని ఇమ్మీడియట్‌గా అక్కడున్న ప్రతినిథి ఎవరైతే అడిషనల్ కో ఆర్డినేటర్ వున్నారో ఆయన ఖండించడం జరిగింది. ఆ యొక్క పత్రికకు రిజాయిండర్ కూడా ఇవ్వడం జరిగింది. అక్కడ మార్చి రెండున పనులు మొదలు పెట్టారు. మార్చి రెండు నుండి పనులు ఇవ్వడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను. అయితే కొంతమంది ఇదివరకు రెండు, మూడు సంవత్సరాల క్రితం వలసలు పోయినవారు మటుకు ఇంకా రిటర్న్ కాలేదన్నారు. ఉదయభాను గారు మాట్లాడుతూ బయటికి పోయిన వారిని మళ్లీ పిలిపించాలన్నారు. ఆ విధంగా బయటికి వెళ్లి పనులు దొరకకుండా అవస్తలు పడే అవకాశముంది కాబట్టి అలాంటి వారిని ఈ హౌస్ ద్వారా మెసేజ్ ఇచ్చి పిలిపించాల్సిన అవసరం మనందరిపైనా వుందన్న విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వంలో వున్న మినిమం వేజ్ యాక్ట్ నిబంధనల ప్రకారం రు. 80/-లు ఇవ్వడం జరుగుతున్నది. ఇక్కడ ఒక విషయాన్ని క్లారిటీతో నేను మనవి చేయదలచుకున్నాను. ఈ మినిమం వేజ్ రేట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం వారు ఒక నిర్ణయానికి వచ్చారు. అదేమంటే వారు ఈ మినిమం వేజ్ రేట్ విషయాన్ని నిర్ణయం చేసే విషయంలో అది రు. 60 కంటే ఎక్కువగా వుంటుంది కాని తక్కువగా వుండదు కాబట్టి మేము ఆ రేట్ నిర్ణయం చేసే వరకు ఏ రాష్ట్రంలో అయితే మినిమం వేజ్ యాక్ట్ సెక్షన్ మూడు ప్రకారం ఎంత అయితే వుంటుందో అంత ఇవ్వమన్నారు. కనుకనే ఈ రోజు మన రాష్ట్రంలో మినిమం వేజ్ యాక్ట్ సెక్షన్ త్రీ ప్రకారం రు. 80/-ల ప్రకారం ఇస్తున్నామనే మాట మనవి చేస్తున్నాను. అదే రకంగా కేంద్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ఎంత ఫిక్స్ చేస్తుందో మనం దానికి abide కావలసి వుంటుందనే మాట కూడా మనవి చేస్తున్నాను. అది రు. 60 కావచ్చు, 70 కావచ్చు, 80 కావచ్చు లేదా 90 కూడా కావచ్చు. కాని ఈ నాడు మాత్రం ఈ ప్రకారంగా రు. 80/-లు ఇవ్వడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. జాబ్ కార్డ్స్ ఇస్యూ చేసే కార్యక్రమం జరుగుతున్నదని కూడా మనవి చేస్తున్నాను. 30 లక్షల 36 వేల 866 అప్లికేషన్లు వచ్చాయి. అయితే చాలా మందికి ఇంతమంది చేస్తారా అనిఅనుమానాస్పదంగా వుంది. చేస్తారా చేయరా అన్నది ప్రభుత్వ నిర్ణయం కాదు. వారు అప్లికేషన్లు ఇచ్చారు. ప్రభుత్వం వారికి జాబ్ కార్డ్స్ ఇస్యూ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం ఈ జాబ్ కార్డ్స్ ఇస్యూ చేయడం ప్రాసెస్‌లో వున్నది. 15వ తారీఖు కల్లా ఈ జాబ్ కార్డ్స్ ఇస్యూ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే రకంగా మార్చి 10వ తేదీ లోపల అన్ని గ్రామాల్లో

గ్రామ సభలు పూర్తి చేసుకొని  సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ తయారుచేసుకొమ్మని కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎవరైతే నేను పనిచేయడానికి సిద్ధంగా వున్నానని అప్లికేషన్ ఇస్తారో ఇచ్చిన తక్షణం 15 రోజులలోపల వారికి పని కల్పించాల్సిన అవసరముంది. కనుక మనం ఆ సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ తయారు చేసుకుంటున్నాము. అలా తయారు చేసుకోకపోతే మనం పనులు ఇచ్చేపరిస్థితుల్లో వుండం. అలా పని ఇవ్వని వారికి నిరుద్యోగ భృతి ఇవ్వవలసిన అవసరముంటుంది. అది కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వుంటుంది కనుక ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకొని గ్రామ సభల ద్వారా సెల్ఫ్ ఆఫ్ వర్క్స్‌ను నిబంధనల మేరకు ఏయే పనులు చేయవలసి వుందో ఆ మేరకు పనులు రెడీగా అవైలబుల్‌గా వున్నాయని, ఆ గ్రామంలో ఐదు, పది, 20 ఎన్ని వుంటే అన్ని తయారు చేసి పెట్టుకుంటే  ప్రయారిటీ ప్రకారం, అవసరాన్ని బట్టి ఆ గ్రామంలో వున్న కూలీలను బట్టి లేదా ప్రక్కనున్న గ్రామంలో కూలీలున్నారు కాని పనులు లేకుండా వుంటే వారికైనా పనులు కల్పించడానికి గాను ఈ పనులు తయారుగా పెట్టుకొనడానికి మార్చి పదవ తేదీ లోపల ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే రకంగా నేను ఇంకొక విషయాన్ని కూడా చెప్పదలచుకున్నాను. ఇప్పుడు పనులు మొదలుపెట్టే విషయం గురించి అడిగారు.

15వ తారీఖు లోపల జాబ్ కార్డ్స్ ఇస్యూ చేయడం అయిపోతే ఫస్ట్ ఏప్రిల్‌కల్లా మనం పనులు ఇచ్చే పరిస్థితుల్లో వుంటాం.  ఎవరైతే వర్క్ అడుగుతారో వర్క్ అడిగిన 15 రోజుల్లోపల ఇవ్వాలనే నిబంధన ప్రకారం ఖచ్చితంగా మనం దానిని ఇంప్లిమెంట్ చేయవలసివుంటుంది. అంతే కాకుండా ఇది కేవలం ఒక స్కీమ్ అని అనేది కాదు. టోటల్‌గా ఒక చట్టబద్ధమైన కార్యక్రమం. కనుక దీనిలో వెనుకబడే ప్రశ్నే లేదని  మనవి చేస్తున్నాను. అయితే దీనిని మనం పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరముంది. చాలామంది ప్రతిపక్ష పార్టీల వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నీరు మీరు మాదిరి ఏమైపోతాయో, ఈ డబ్బులు అన్నీ కాజేస్తారేమో అని ఎవరైతే అనుమానాలు వ్యక్తం  చేస్తున్నారో వారికి నేను  మనవి చేయదలచుకున్నది ఏమంటే దీనిలో అనుమానాలకు ఎటువంటి తావు లేకుండా పనులు  సెలెక్ట్ చేయవలసింది గ్రామస్తులే. పనులు చేయవలసింది గ్రామాల్లో వున్న కూలీలే. పనులను ఐడెంటిఫై చేసేది గ్రామ సభల ద్వారా. ఆ తరువాత దానిని సోషల్ ఆడిట్ చేసుకునేది  గ్రామస్తులే. కనుక దీనిలో ఏ రకంగా వుందంటే ఏదో కూలికి వచ్చారు. ఏడుగంటలు కూలిలో  వున్నారు. సాయంత్రం వెళ్లిపోయారు అంటే వారికి వేజ్ ఇవ్వడం జరగదు. కనుక డిపార్ట్‌మెంటు వారు సుమారు 158 డిఫరెంట్ టైప్స్ ఆఫ్ వర్క్స్‌ను, వాటి డేటా అంతా కలెక్ట్ చేసి వర్క్‌వైజ్ మోషన్ స్టడీస్ ద్వారా ఒక ఇంపార్టెంట్ కమిటీ  వేసిదానిలో  శ్రీ కొండల రావు పంచాయతిరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ రిటైర్డ్, మరియు  మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ రెప్రజెంటేటివ్‌గా, ప్రిన్సిపల్ ఛీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,  గ్రౌండ్ వాటర్ డైరెక్టర్ వీరందరితో పాటుఇరిగేషన్ ఛీఫ్ ఇంజనీర్  రిటైర్డ్  శ్రీ హనుమంత రావు గారి ఆధ్వర్యంలో ఒక టెక్నికల్ కమిటీని కూడా వేసి వాటన్నింటిని కూడా స్టడీ చేయించి ఎస్.ఎస్.ఆర్.ను కూడా ఫిక్స్ చేయడం జరిగింది. ఏడు గంటల్లో ఒక పురుషుడు ఎంత పని చేయగలుగుతాడో ఒక స్త్రీ కూడా అంత పని చేయగలుగుతుంది. ఆ యొక్క పని టర్న్ ఔట్‌ను బట్టే వేజ్ ఇవ్వడం జరుగుతుంది. అందువల్ల దీనిని అపార్థం చేసుకోవడం సరికాదని మనవి చేస్తున్నాను. ఇందులో కేవలం పని చేసినంత  మాత్రాన వేజ్ వస్తుందనేదీ లేదు. కొలబద్దల్ని బట్టే వేజ్ వస్తుంది. అయితే మహిళలకు, పురుషులకు ఇద్దరికి కూడా  సమానంగా వేజ్

ఇవ్వబడుతుంది. అదే రకంగా ఒక కుటుంబం అంటే ఎవరు అనే కన్‌ఫ్యూజన్‌లో వున్నారు. కుటుంబం అంటే భార్యాభర్త డిపెండెంట్ చిల్డ్రన్. డిపెండెంట్ కాకుండా ఇన్‌డిపెండెంట్ అయితే కేవలం పెళ్లి చేసుకుంటేనే ఇండిపెండెంట్ అనేది తప్పు. వారు మేజర్ అటైన్‌మెంట్ అయిన తరువాత వారి జాబ్ కార్డు వారు తీసుకోవాలి. ఆ రకంగా వారికి ఉపాధి కల్పించే అవకాశాలుంటాయి. అదే రకంగా దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి కేవలం ప్రభుత్వ డిపార్ట్‌మెంటుల మీదనే ఆధారపడకుండా ప్రతి గ్రామానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్‌ను రిక్రూట్ చేసుకోవడం జరుగుతుంది. దాని కంటే ముందు ఒక విషయం చెబుతాను. దీనిలో ఏ రకమైన పనులు చేయాలంటే సస్టెయినబుల్ వర్క్స్...... ఎలాగంటే వాటర్‌కన్జర్వేషన్ కానీ ఏ పని చేసినా ఇరిగేషన్‌కు సంబంధించినవి, అఫోరెస్టేషన్, ట్రీ ప్లాంటేషన్. ఇలా ఏ పని చేసినా దాని వల్ల భవిష్యత్తులో పని కలగాలి. దీని వల్ల అసెట్స్ క్రియేషన్ అనేది ప్రయారిటీ కాదు. అసెట్స్ క్రియేషన్ అనేదేకాకుండా పనులు చేయడం ద్వారా భవిష్యత్తులో పని కలిగి వుండాలి. డెవలప్‌మెంట్ ఆఫ్ ల్యాండ్. ఎస్సి., ఎస్‌టి., బీసీ. వీళ్లవే కాకుండా గవర్నమెంట్ అసైన్ చేసిన ల్యాండ్స్ కూడా డెవలప్ చేయడానికి అవకాశముంటుంది. వాటిని డెవలప్ చేసుకోవడమే కాకుండా ఆ తరువాత కూడా రెగ్యులర్‌గా వారికి పని లభిస్తుంది. అదేరకంగా ఇరిగేషన్ కెనాల్స్, మైక్రో అండ్ మైనర్ ఇరిగేషన్ యాక్టివిటీస్, డిసిల్టింగ్ ఆఫ్ ట్యాంక్స్, ఫ్లడ్ కంట్రోల్ ప్రొటెక్షన్ వర్క్స్ ఇన్‌క్లూడింగ్ డ్రైనేజ్ అండ్ వాటర్ లాగ్డ్ ఏరియాస్, రూరల్ కనెక్టివిటీ ఈ రకమైన పనులే చేపట్టాలి. మరి మేం బిల్డింగులు కట్టుకుంటాం, లేకుంటే వంతెనలు కట్టుకుంటాం అంటే ఈ రూల్స్ పర్మిట్ చేయవనే మాట నేను మనవి చేస్తున్నాను. దీనిలో పని చేసే వారికి కొన్ని సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుంది. నలుగురైదుగురు మహిళలు చిన్న పిల్లలతో పనికి పోతే ఆ పిల్లలకు కూడా షెల్టర్ ఇవ్వడం, ఒక ఆయాను ఇవ్వడం జరుగుతుంది. మెడికల్ అసిస్టెన్స్ కోసం ఫస్ట్ ఎయిడ్ సదుపాయాన్ని కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అనే విషయాన్ని కూడా నేను మనవి చేస్తున్నాను.

మ.12.30

అదే రకంగా ఈపనుల్లో 75 శాతం పనులను గ్రామ పంచాయతీలు డిసైడ్ చేయాలి, 15 శాతం మండల్ పరిధిలో వున్న పనులను మండల్ పరిషత్‌లు డిసైడ్ చేయాలి, అదే విధంగా మిగతా పది శాతం పనులను జిల్లాపరిషత్‌లు డిసైడ్ చేయాలి. ఎట్టిపరిస్థితుల్లో కనీసం యాభై శాతం పనులను గ్రామ పంచాయతీవాళ్లే, గ్రామానికి సంబంధించిన వాళ్లే ఎగ్జిక్యూట్ చేయాలి with the assistance of Line department అనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

ఈ కార్యక్రమాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి కొంతమంది ఉద్యోగస్తులను టెంపొరరీగా, కాంట్రాక్ట్ బేసిస్ మీద పదమూడు జిల్లాల్లోని 657 మండలాలలో, 13056 గ్రామ పంచాయతీలలో రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతోంది. ఒక గ్రామానికి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఉంటాడు. మస్టర్ రోల్ పైన ఆనరోరియం క్రింద అతనికి నెలకు రూ. 1200 లు ఇవ్వడం జరుగుతుంది. సెలెక్షన్ ప్రాసెస్ ఎలా వుంటుందంటే – అప్లికేషన్స్‌ను గ్రామ పంచాయతీలకు ఇస్తే వాటిని ఫిల్టర్ చేసి ముగ్గురి పేర్లను గ్రామ పంచాయతీ వాళ్లు ఎండిఓ కు ఫార్‌వర్డ్ చేస్తారు. దాంట్లోంచి ఎవరైతే బెటర్‌గా వున్నారను కుంటే వారిని ఎండిఓ సెలెక్ట్ చేస్తారు . అయితే దీనిమీద కంప్లెయింట్స్ వచ్చాయి. గ్రామ పంచాయ తీలో వారికి అనుకూలంగా వున్న వారి పేర్లనే ఫార్‌వర్డ్ చేస్తున్నారు, వేరే పేర్లను ఫార్‌వర్డ్ చేయడం

లేదనే ఫిర్యాదులు వచ్చినపుడు, రూల్స్‌ను సవరించి నిబంధనల్లో ఏమి పెట్టామంటే, అప్లికేషన్స్‌ను డైరెక్ట్‌గా ఎండిఓ కు ఇచ్చుకోవచ్చని చెప్పాం . గ్రామ పంచాయతీల ద్వారా వచ్చిన పేర్లను, ఈవిధంగా వచ్చిన పేర్లను పరిశీలించి అందులో బెటర్ క్వాలిఫైడ్ వాళ్లను ఎండిఓ సెలెక్ట్ చేస్తారనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అదే విధంగా మండలానికి ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్స్ ఉంటారు. అందులో ఇద్దరు ఇంజినీరింగ్ డివిజనుకు, మరొకరు అగ్రికల్చర్ ఫీల్డ్‌కు సంబంధించిన వారుంటారు. వారికి నెలకు సుమారుగా రూ. 4వేల జీతమే గాకుండా మరో రూ. 500 లు ట్రావెలింగ్ అలవెన్స్ వుంటుంది. ఈపోస్టుకు సంబంధించిన క్వాలిఫికేషన్స్‌కు కొన్ని నిబంధనలు పెట్టాం . ఐటిఐ గాని, పాలిటెక్నిక్‌గాని, బిఎస్‌సి (అగ్రికల్చర్) గాని field of activity ను బట్టి ఆ క్వాలిఫికేషన్స్ ద్వారా వీళ్లను సెలెక్ట్ చేస్తారు. వీరికి ఒక రిటెన్ టెస్ట్ వుంటుంది, తర్వాత ఇంటర్వ్యూ కూడా పెట్టి సెలెక్ట్ చేయడం జరుగుతుంది. మండలానికి ముగ్గురుండే వీళ్లలో 75 శాతం డైరెక్ట్‌గా రిక్రూట్‌మెంటుచేస్తే మరో 25 శాతం ప్రభుత్వంలో వున్న అధికారుల్లో డెప్యుటేషన్ మీద వచ్చే వారుంటే వారిని తీసుకోవడం జరుగుతుంది. అదే రకంగా ప్రతి మండలంలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్స్ ఉంటారు. వీరికి నెలకు సుమారుగా రూ. 4వేల జీతముంటుంది. ఇది పూర్తిగా టెక్నికల్ పోస్ట్ కాబట్టి టెక్నికల్ క్వాలిఫికేషన్స్ ఆధారంగా రిక్రూట్‌మెంటు జరుగుతుంది. జరిగే పనులన్నింటినీ కూడా కంప్యూటరైజ్ చేయడం జరుగుతుంది. పేమెంట్స్, ఏఏ రకాలు పనులు జరుగతున్నాయి, మెజర్‌మెంట్స్ తదితర వివరాలన్నీ కూడా కంప్యూటరైజ్ అవుతాయి గనుక మనకు ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ ఎప్పుడు కావాలంటే అప్పుడు అవైలబుల్‌గా వుంటుంది. దీంట్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మనవి చేస్తున్నా ను.

వీళ్లే గాకుండా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ వుంటారు. దీనికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ మరియు ఆ పైన క్వాలిఫికేషన్ ఉండాలి. దీనికి ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ వంటి పెద్ద వాళ్లను పెట్టడం జరుగుతోంది. హైలీ క్వాలిఫైడ్ అయిన వీళ్లకు జీతం నెలకు ట్రావెలింగ్ అలవెన్స్‌తో కలుపుకుని రూ. 9వేలు ఉంటుంది. దీనికి నిబంధనలేమంటే – ఎగ్జామినేషన్ మరియు గత అనుభవానికి మార్కులను పెట్టి, ఆ తర్వాత ఇంటర్వ్యూ చేసి వారిని సెలెక్ట్ చేయడం జరుగుతుంది. ఈరోజు ప్రతి పనికి సంబంధించి సోషియల్ ఆడిట్ కంపల్సరీగా వుంది. గ్రామస్తులే దీన్ని చేసుకోవలసి వుంటుంది. గ్రామంలో ఉన్న పెద్దలే గాకుండా ఎన్‌జిఓ స్, వివిధ ఆర్గనైజేషన్స్ అన్నీ కూడా పనులు కరెక్ట్‌గా జరిగాయో లేదో చూడవలసి వుంటుంది. వీళ్లే గాకుండా లైన్ డిపార్టుమెంటుకు సంబంధించిన వాళ్లు కూడా కోఆర్డినేట్ చేస్తారు. గ్రామ పంచాయతీ ద్వారా మేజర్‌గా పనులు జరుగుతున్నపుడు, జిల్లా లెవెల్‌లో దీనికి కలెక్టర్ చీఫ్ కోఆర్డినేటర్‌గా వుంటారు. అడిషనల్ కోఆర్డినేటర్స్‌గా పి.డి–డ్వామ్వా, పి.డి–డిఆర్‌డిఏ, సిఇఓ–జిల్లాపరిషత్, ఐటిడిఏ ఏరియాస్‌లోనైతే పి.డి.–ఐటిడిఏ వుంటారు.

అధ్యక్షా, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరికీ తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున పబ్లిసిటీ చేపట్టడం జరిగింది. రేడియాలు, టివి లు, న్యూస్ పేపర్స్, వీడియో స్పాట్స్, వాల్‌పోస్టర్స్, బ్యానర్స్ specific ......Primary stakeholedrs, wage seekers ఎవరైతే వుంటారో వారికి తెలిసే విధంగా చాలా రకాలుగా propaganda చేస్తున్నాం . గ్రామాలలో ఉన్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను కాన్ఫిడెన్స్ లోకి తీసుకుని వారిని కూడా ఇన్వాల్వ్ చేసి కమ్యూనికేషన్ కిట్ ఇవ్వడం ద్వారా వాళ్లు గ్రామాలలో తిరిగి ఈ పథకం గురించి చాలా డీటెయిల్డ్‌గా తెలియజేయడం జరుగుతోంది. జానపద బృందాల

ద్వారా కూడా ఈ కార్యక్రమం ప్రజలకు తెలిసేలా చేస్తున్నాం . ఈపాటికి అన్ని గ్రామాలలో ఈ కార్య క్రమ వాస్తవాలను తెలియజేయడం జరిగింది. ఇది ఇంప్లిమెంటేషన్ చేస్తుంటే రోజురోజుకు ఖచ్చి తంగా దీంట్లో వున్న విషయాలన్నీ తెలియవస్తున్నాయి. ఈరోజు శాసనసభ్యులుగా, ప్రజాప్రతినిధు లుగా అందరూ కూడా దీన్ని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవలసిన అవసరం వుంది. పని చేసిన వారికి పధ్నాలుగు రోజులు అంటే రెండు వారాలకు ఒకసారి వేతనాలు ఇవ్వవలసి వుంటుంది. ఇది మొత్తం క్యాష్ రూపకంగానే ఇవ్వడం జరగుతుంది. దీంట్లో 90 శాతం కేంద్రప్రభుత్వం పే చేస్తే 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం పే చేస్తుంది. దీనికి రూ. 900 కోట్ల బడ్జెటు అనుకుంటే, అందులో 90 కోట్లు మన రాష్ట్ర ప్రభుత్వం తరపున బడ్జెటులో పొందుపరచడం జరిగింది. అయితే దీనికి లిమిట్ అన్నది లేదు. ఇంతమందికే ఇస్తాం, ఇంతే ఇస్తామన్నది లేదు. కేంద్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది, ఎంత మంది పనికి వచ్చినా ఇబ్బంది లేదు, ఎంతైనా గాని తొంభై శాతం బిల్లు ఎమౌంటును ఇవ్వడానికి వారు సిద్ధంగా వున్నారు. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను. నేను శాసనసభ్యులను, ప్రజాప్రతినిధులను కోరేదేమంటే, ఏ గ్రామంలో కూడా నిరుద్యోగ భృతి ఇచ్చే పరిస్థితిని రానీయొద్దు, మనం ఖచ్చితంగా ఇంట్రస్ట్ తీసుకుని, గ్రామ సభల్లో పాల్గొని వర్క్సును ఐడెంటిఫై చేయడం లో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుంది. పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్న తర్వాత పని లేదనే మాట ఎక్కడ వచ్చినా రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరే గాకుండా ప్రజాప్రతినిధులకు అది మంచిది కాదని, మనం ఇన్ఎఫెక్టివ్‌గా వున్నామనే మెస్సేజ్ పోతుంది గనుక దయచేసి ఈ కార్యక్రమం యొక్క లాభాలను ప్రతి గ్రామంలో పొందవలసిన అవ సరం ఉందని మనవి చేస్తున్నాను. వీరికిచ్చే వేజెస్ కూడా బ్యాంక్స్ ద్వారా గాని, పోస్టాఫీసుల ద్వారా గాని ఇవ్వడం జరుగుతుంది. దీంట్లో మధ్య దళారీలు గాని, కమిషన్లు గాని లేకుండా చేయడం జరు గుతోంది. ఎండిఓ స్‌కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతోంది. ఎందుకంటే మండల స్థాయిలో మండల్ ఆఫీసర్‌గా, ఇన్‌ఛార్జ్‌గా ఆయన వుంటారు గనుక ఇంకొక అడిషనల్ అధి కారి ద్వారా ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతుంది. ఎవరినైతే సెలెక్ట్ చేస్తున్నామో, ప్రాసెస్ నడుస్తోందో వారందరికీ 'అపార్డ్' లో ఇవ్వడం జరుగుతుంది. రాష్ట్రంలో ఈనాడు పెద్ద ఎత్తున దీని క్రింద కార్యక్ర మాలు జరుగుతున్నాయి. ఈరోజు రాష్ట్రంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం చాలా సంతృప్తికరంగా వుంది. ఈరోజు మన రాష్ట్రానికి ఒక ప్రత్యేకత వచ్చింది. ఎక్కడ చూసినా సుడిగాలిలా బ్రహ్మాండంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఒకవైపు ఇందిరమ్మ ప్రోగ్రాము, మరొక వైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇంకొక వైపు జలయజ్ఞం, మహిళా సంఘాలకు పావులా వడ్డీకి రుణాలు ఇస్తూ వారికి సాధికారతను సాధించడం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్ర మాలలో ఈరోజు వరల్డ్ బ్యాంకు ఛైర్మన్, అమెరికా ప్రెసిడెంట్ బుష్ లు పాల్గొనడం, వారే వాలంట రీగా ముందుకు వచ్చి ఎక్కడ ఏమి జరుగుతోందో తెలుసుకోవడానికి ప్రయత్నం జరిగిందంటే ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో ముందడుగు వేస్తున్న ఈ ప్రభుత్వానికి గర్వకారణమని మనవి చేస్తున్నాను. చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన కార్యక్రమాలు ఇంత ధైర్యంగా, ఎఫెక్టి వ్‌గా అమలు జరిగిన దాఖలాలు లేవు. డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి, ఎంత వస్తాయన్నది గాకుండా వాటిన్నింటిని గురించి తర్వాత ఊహించి, దానికి ప్రణాళిక తర్వాత చేసుకుని ఎంతో ధైర్యంగా ముందుకెళుతున్న రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసుకోవలసిన బాధ్యత మనందరిపైనా వుందని మనవి చేస్తున్నాను. ఇందిరమ్మ పథకం, నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్

గ్యారంటీ స్కీము ఈ రెండు ఒకేసారి అమలవుతున్నపుడు, ఈ రెండింటి కోఆర్డినేషన్ ద్వారా రానున్న మూడు సంవత్సరాలలో , ఏ కలలైతే మన ముఖ్యమంత్రిగారు కన్నారో అవి సాకారమై, బాపుజీ చెప్పిన రకంగా గ్రామ స్వరాజ్యంతోబాటు గ్రామ పటిష్టతకు, గ్రామ ప్రజల బ్రహ్మాండమైన అభివృద్ధికి ఇవి దోహదపడతాయనే విశ్వాసాన్ని తెలియజేస్తున్నాను. అన్ని సదుపాయాలున్న తర్వాత కూడా మనం అఛీవ్ చేసుకోలేకపోతే ప్రజలు క్షమించరు. ప్రధానంగా పాలకపక్షమైన మా శాసనసభ్యులంద రికీ ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. మనమందరమూ కూడా గట్టిగా ఇంట్రస్ట్ తీసుకుని ఈ కార్యక్ర మాలన్నీ కూడా విజయవంతం అయ్యేలా చూడాలి. అయితే ఈ ప్రోగాములో పాలకపక్షం, ప్రతిపక్షం అనే వ్యత్యాసం లేకుండా ప్రజల అభివృద్ధే మాధ్యేయం, ప్రజలకు మేలు చేయాలన్నదే మా ప్రభుత్వం ఉద్దేశ్యం, ఇది మా కమిట్‌మెంట్ అన్న విధంగా ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నాం . భగవంతుణి ఆశీసులతో, ప్రజల సహకారంతో, ప్రజలకు ఈనాడు ప్రభుత్వం మీద వున్న విశ్వాసంతో ముందుకు సాగుతూ బ్రహ్మాండంగా, దిగ్విజయంగా ఈ కార్యక్రమాన్ని చేపడతామనే మాట మీతో మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.40

డా.కె. నగేష్ (ఆలేరు) : అధ్యక్షా, ఈ రోజు ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీము ప్రధాన ప్రతిపక్షం అదేవిధంగా శ్రమ జీవుల కోసం తహతహలాడే కమ్యూనిస్టులు లేకుండా జరుగుతుంది. వారుంటే నిర్మాణాత్మకమైన సూచనలు ప్రభుత్వానికి అంది ఉండేవి. కాంగ్రెసు పార్టీ వారికి కాంగ్రెసు ప్రభుత్వం సమాధానం ఇచ్చే పరిస్థితి ఉందని బయట చెప్పే అవకాశం ఉంది. కాబట్టి నాకు కొంచెం సమయం ఎక్కువ ఇవ్వాలి. ఆల్‌రెడీ చట్టం అయిపోయింది కాబట్టి నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తాను. ఈ రోజు ప్రభుత్వానికి అందిన నివేదిక ప్రకారం 27,04,599 మంది ఉపాధి కావాలని కోరుకున్నారు. దానిలో గౌరవ మంత్రిగారు కుటుంబాన్ని నిర్వచించడంలో కొంత ఇబ్బంది అయిందని భావిస్తున్నాను. భార్య, భర్త, పిల్లలు, పెండ్లి కాని వారు ఉంటారు. మన భారతీయ సాంప్రదాయం ప్రకారం జాయింట్ ఫ్యామిలీలున్నాయి. ఒక కుటుంబంలో ఒకరికే ఉపాధి హామీ ఇచ్చే పద్ధతి ఉంది. తొమ్మిది జిల్లాలు ఇందులో చేరుతాయి. కాబట్టి దాదాపు 1,08,22,396 మంది ఉపాధి కోరుకున్న వ్యక్తులుగా కుటుంబసభ్యులుగా ఉన్నారు. 8 కోట్ల జనాభాలో 1.8 కోట్ల మంది అన్నమో రామచంద్రా అని ధృవీకరించినట్లు అవుతుంది. కుటుంబాన్ని సరైన పద్ధతిలో డిఫైన్ చేసి గ్రామీణ పద్ధతులు పెంపొందించాలి. మనకు ఉన్న వ్యవస్థలో తట్ట, పార, గడ్డపార పట్టుకోగలిగే వారికి ఈ కార్యక్రమం అందించడానికి అవకాశం ఏర్పడుతుంది. తట్ట, పార, గడ్డపార అలాంటి అవకాశం లేకున్నా పని చేయని వారికి ఈ స్కీములో ఏ రకంగా పొందుపరచి వారి ఆకలిని తీర్చగలరో మంత్రిగారు ఆలోచించాలి. రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రామం, గ్రామం తిరిగి అక్కడున్న ఇబ్బందులను ఆత్మహత్యలు, ఆకలి చావులు, చేనేత కార్మికుల యొక్క ఆకలి చావులు, ఆత్మహత్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాము. దానిని దృష్టిలో పెట్టుకొని చేనేత కార్మికులను గమనంలోకి తీసుకోవాలి. భువనగిరి డివిజన్‌లో చాలా మంది ఆకలిచావుల పాలయ్యారు. ప్రతి గ్రామంలో 5 నుండి 10 మంది చనిపోవడం జరిగింది. కేంద్రం నుండి ఎస్‌ఎస్‌ఇవైలో వచ్చిన డబ్బులు ప్రత్యేక ప్యాకేజిలో రాకుంటే కేంద్ర ప్రభుత్వం ఇవ్వదు కాబట్టి వారిని కూడా ఇంక్లూడ్ చేయడానికి అవకాశం ఉంది. దీనిలో కేంద్రం రు.72, రాష్ట్రం రు.8లు ఇస్తుంది. కాబట్టి కొంత పర్సెంటేజ్ పెంచి

ఈ చేనేత కార్మికులను ఆదుకోవలసిన అవసరం ఉంది. గ్రామాలలో ఉన్న వ్యవసాయ కూలీలకు, వారి బ్రతుకుదెరువు కోసం పెట్టుకున్నారు. కాబట్టి భూమి ఉన్నదన్న భావనతో ఈ వంద రోజులు ఎలా లెక్కపెట్టారో గమనంలోకి తీసుకోవాలి. సామాజిక అర్థం శాస్త్రవేత్త శ్రీ ఎస్.విద్యాసాగర్ .........

/అంతరాయం/

I am not wasting time. I am giving complete information. కమ్యూనిస్టులు చెప్పవలసింది నేను చెబుతున్నాను. మనకు వంద రోజులు ఎలా నిర్ణయించారో సభ్యులకు అవగాహన కావాలి. ఆవిధంగా ప్రజలకు కూడా చేరుతుంది. మంత్రిగారు చెప్పిన విధంగా ఒక కుటుంబానికి ఒక సంవత్సరంపాటు తిండి కావాలంటే 750 కేజీల బియ్యం కావాలి. ఒక్క ఎకరం ఉన్న వ్యక్తి కరువును దృష్టిలో పెట్టుకొని ఈ స్కీము పెట్టాము. కాబట్టి ఒక్క ఎకరం ఉన్న అతనికి 750 కేజీలు అంటే 11 క్వింటాల్సు వడ్లు పండుతాయనుకుంటే ఎడ్లతో పొలం దున్నడానికి మూడు పని దినాలు, నారుపోయడానికి, కలుపు తీయడానికి ఒక రోజు, నాట్లు వేయడానికి 12 రోజులు, ముదురు తీయడానికి, కలుపు తీయడానికి 12 రోజులు, కోతలకు 10 రోజులు, పంటలు కోయడానికి, నూర్పిళ్లు చేయడానికి 4 రోజులు అవసరం అవుతాయి. అలాగే సంవత్సరానికి రెండు జతల బట్టలు కావాలి. పత్తి నుండి దూది తీయడానికి ఒక రోజు, దూది నుండి దారం తీయడానికి 6 రోజులు, దారంతో బట్ట నేయడానికి 4 రోజులు, చేతితో కుట్టడానికి రెండు రోజులు, అదే ఆడవారికి సంబంధించి..........

శ్రీ డి. శ్రీనివాస్: లెట్ మి క్లారిఫై. దయచేసి సభ్యులందరూ ఈ కార్యక్రమాన్ని అర్థం చేసుకొని మాట్లాడమని చెబుతున్నాను. దీనిలో కేంద్ర ప్రభుత్వం యాక్ట్ ద్వారా ఇచ్చిన నిబంధనల మేరకు స్పెసిఫిక్‌గా వారు ఐడెంటిఫై చేసిన పనులే చేయాలి. ఈ ప్రోగ్రామ్‌లో వంద రోజుల వరకు ఇవ్వడం జరిగింది. అంతకుమంచి దేర్ ఈజ్ నో అస్యూరెన్స్. వేరే టైమ్‌లో వేరే పని చేయాలి. ఎక్కడైతే ఎంప్లాయ్‌మెంట్ అవకాశం లేనేలేదో అక్కడ ఈ స్కీమ్ ద్వారా లబ్ది పొందవచ్చు. కుటుంబం అంటే చాలా క్లియర్‌గా చెప్పాను, husband, wife and dependant children. 22 సంవత్సరాలైతే సెపరేట్‌గా ఉంటాడు. వారు సెపరేట్ కార్డ్ తీసుకోవచ్చు. చిన్నపిల్లలు, డిపెండింగ్ చిల్డ్రన్, పెండ్లి కాని వారు మేజర్ కాని వారు మాత్రమే ఇందులోకి వస్తారు. ఈ లెక్కలు వేసి ఒక వ్యక్తి పొద్దున నుండి మూడు పూటల భోజనం పెట్టే స్కీము. అంటే 365 రోజులు తీసుకునే కార్యక్రమం కాదు. Minimum guarantee of 100 days work. వేరే టైమ్‌లో వేరే పనులు దొరుకుతాయి. రు.8వేలు వంద రోజులు చేస్తే వస్తాయి. నూలు నేయడం, పొలం పనులు మొదలైన డిస్క్రిప్షన్ చేస్తే , దానికి, దీనికి సంబంధం లేదు. హ్యాండ్‌లూమ్ వీవర్స్ గురించి చెప్పారు. వీవర్సు కోసం ఒక సెపరేట్ ప్యాకేజి ఇచ్చి ఎలా ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఈ యాంగ్జైటీ మాకు కూడా ఉంది. దీనిలో స్పెసిఫైడ్ వర్క్స్ చేయాలనే వారు ఉంటారు. కొంతమంది వేరే వేరే పనులకు కొంతమందికి ఇచ్చే అవకాశం ఉంటుంది. అంతవరకు ఇవ్వగలము. ఈ నిబంధనల మేరకు యాక్ట్‌లో వర్క్స్‌ను మాత్రమే ఆ పరిధిలోకి వస్తాయి. దాని కంటే ఎక్కువ తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదు. ఈ రకమైన వర్క్స్ సూచించగలిగాము. ప్రొడక్టివిటీని పెంచే పనులు చేయాలి. సుదీర్ఘంగా విడమరచి అన్ని లెక్కలు వేస్తే కాదు. బేసికల్లీ మినిమమ్ గ్యారంటీ ప్రోగ్రామ్‌కు సంబంధించి క్లారిఫికేషన్సు అడగండి.

DR. K. NAGESH : I am not deviating from anything. నా ఉద్దేశ్యం ఒకటే. భూమి లేని నిరుపేదలకు కూలీలుగా ఉండి ఆత్మహత్యలు చేసుకున్న వారికి ఇచ్చిన పరిస్థితి. భూమి లేకుండా ఉన్న వారికి ఎక్కువ అవకాశం ఇవ్వాలనే కాంటెక్స్ట్‌లో క్లారిఫికేషన్ అడుగుతున్నాను. భూమి ఉండి కరువు ఉన్న వారికి ఈ రకంగా ఉపయోగపడుతుంది. కాబట్టి ఎక్కువ పెంచవలసిన అవసరం ఉంది. ఫస్టు పేజీలో మూడవ పేరాలో ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో డిమాండు మీద వంద రోజులకు తక్కువ కాకుండా వేతన ఉపాధికి కల్పించాలి. That is what I want to represent to the Government. భూమి లేని వారికి నిరుపేద కూలీలకు వంద రోజుల కంటే ఎక్కువ ఇవ్వండి. తిండికి, బట్టలకు బ్రతుకుదెరువు కోసం ఎక్కువ ఇవ్వాలి. కాబట్టి ఇలా లేని వారు ఎంతమంది ఉన్నారు, నిరుపేదలు గుడిసెలలో ఉండే వారు ఎంతమంది ఉన్నారు. వారికి ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఇవ్వాలి. ఇల్లు కట్టడానికి ఎన్ని పని దినాలు అవసరం అవుతాయి? ఆ విధంగా లెక్కవేస్తే 200 చదరపు అడుగులలో ఇల్లు కట్టాలంటే 255 రోజులు పనిదినాలు లెక్క అవుతుంది. అంటే రోజుకు 8 గంటల చొప్పు పని చేయవలసి ఉంటుంది.

మ.12.50

(శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

మేము ఎందుకు కోరుతున్నామంటే, ఇందులో ఎక్స్‌టెండ్ చేయడానికి అవకాశం ఉంటే దాని గురించి ప్రభుత్వం ఆలోచించాలి. అదే విధంగా మనం కుటుంబం అనే పదానికి నిర్వచనం ఇవ్వకపోతే, చాలా మంది తమ అమ్మాయిలకు ముందే పెళ్లి అయిపోందని చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పనికి ఆహార పథకం అమలు జరిగినపుడు అవకతవకలు జరిగాయి. దానితో మనం బాల్యవివాహాల్ని ప్రోత్సహించినట్లవుతుంది. దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. దానిని గమనంలోకి తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎనిమిది పని గంటలుగా మనం నిర్ణయించాము. అయితే తెలంగాణ ప్రాంతంలో వర్షపాతం లేని భూమి గట్టిగా ఉండి, క్యూబిక్ మీటర్ భూమిని గడ్డపారతో కాని, పారతో గాని త్రవ్వినా మట్టి రాని పరిస్థితి ఉంటుంది. కాబట్టి working hours, quantum of work ను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే, సెంట్రల్ గవర్నమెంట్ రూపొందించిన నిబంధనల్ని కొద్దిగా డీవియేట్ అయినా ఆ విధంగా ముందుకు పోవలసిన అవసరం ఉంది. యంత్రాలు వాడకూడదంటున్నారు. సంతోషము. ఎందుకంటే ఒక ట్రాక్టరుతో పని చేయిస్తే 8 రోజులు, ఒక బుల్‌డోజర్‌తో పని చేయిస్తే ఎనిమిది మంది నిరుద్యోగులయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి మీరు పెట్టిన ఈ నిబంధనను సమర్థిస్తున్నాను. కాని తెలంగాణ ప్రాంతంలో లోతైన బావులున్నాయి. వాటికి మోటార్లు పెట్టి నీటిని తోడుకునే పరిస్థితి ఎప్పుడో పోయింది. అదే విధంగా ఎడ్లతో వ్యవసాయం చేసే పరిస్థితి పోయింది. కాబట్టి క్రేన్లను లిమిటెడ్‌గా లోతైన బావుల నుండి పూడికను తీసుకోవడానికి ఉపయోగించుకోవడానికి గాని, ఎందుకంటే మైనర్ ఇరిగేషన్ కింద ఈ కార్యక్రమాలు పెట్టుకున్నాము కాబట్టి, కరెక్టుగా అసెస్ చేసి, చిన్న, చిన్న క్రేన్లు పెట్టుకునే అవకాశం ఇచ్చినట్లయితే నీటివనరుల్ని పెంచుకునే అవకాశం ఉంటుంది.

గ్రామీణ స్థాయిలో విలేజ్ సెక్రటరీని ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ అంటున్నారు. విలేజ్ సెక్రటరీలు లేని గ్రామాలెన్ని? విలేజ్ సెక్రటరీలు లేని గ్రామ పంచాయితీలు ఎన్ని? ఆ లోటును ఎట్లా పూరిస్తారో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మనం ఇప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను రిక్రూట్ చేసుకుంటామంటున్నారు. వారిని ఏ పద్ధతిలో తీసుకుంటారు? ఎందుకంటే, మా జిల్లాలో గతంలో 150 మంది ఎ.పి.ఎమ్.లను తీసుకున్నారు. వారంతా ఆంధ్రులు. అయితే మొన్ననే మా జిల్లా డిడిఆర్‌సి మీటింగ్‌లో జానారెడ్డిగారు చెప్పారు-610 జి.ఓ. అమలు చేస్తున్నాము, వారందర్ని పంపించివేయండని. కాబట్టి రేపొద్దున మీరు వీళ్లను కూడా అవుట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్ చేసుకుంటే తెలంగాణ ప్రాంతంలో మళ్లీ ప్రాబ్లమ్ వస్తుంది.

ఛైర్మన్ : త్వరగా ముగించండి. క్లారిఫికేషన్లకు పది నిమిషాలు టైమ్ తీసుకుంటే ఎట్లా? మిగతా సభ్యులు కూడా ఉన్నారు.

డా.కె. నగేష్: అదే విధంగా 100 రోజుల పాటు ఒక కంట్రాక్టరు కార్మికులను తీసుకున్నట్లయితే, కార్మిక చట్టం ప్రకారం 90 రోజులు పని చేసిన తర్వాత వాళ్లను ఆ కంట్రాక్టరు పర్మినెంట్ చేసే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి దాని గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

బ్యాంకుల ద్వారా కాని, పోస్టాఫీసుల ద్వారా చెక్కుల ఇస్తామంటున్నారు. ఇది చాలా ముఖ్యమైన అంశం. ఇప్పటికే మహిళా సంఘాలు పొద్దున వచ్చి, రాత్రికి పోతున్నారు. ఉదాహరణకు చెపుతాను మా ఆలేరు మండలంలో 5390 మంది కార్మికులుగా రిజిస్టర్ అయితే, అక్కడి ఎస్.బి.హెచ్. లో 13,468 సేవింగ్స్ అకౌంట్స్ ఉన్నాయి. అక్కడ ఒక బ్యాంక్ అకౌంట్ తెరవడానికి 15 రోజులు పడుతోంది. అదే విధంగా హౌజింగ్ స్కీమ్ చెక్కుల్ని గాని, స్కూల్ అదనపు గదులు కట్టిన వాటికి సంబంధించిన చెక్కుల్ని బ్యాంక్‌లో వేసుకుంటే సరిగా డబ్బులు ఇవ్వడం లేదు. డిడక్టు చేసుకుని ఇస్తున్నారు. కమర్షియల్ బ్యాంకుల్లో స్టాఫ్ తక్కువుగా ఉంది. స్టాఫ్ తక్కువుగా ఉంటే, ఎక్కువ అలవెన్స్‌లు వస్తాయనే భావంతో అక్కడి వాళ్లకు నష్టం జరుగుతోంది. అటువంటి బ్యాంకుల ద్వారా ఏ రకంగా ఇస్తారు? ఆ రకంగా పోయినట్లయితే ఆడవాళ్లకు ఒక రోజు కూలీ ఎగిరిపోయే పరిస్థితి వస్తుంది. అదే విధంగా మండల కేంద్రాల్లో కనీసం షెడ్యూల్డు బ్యాంకులు కూడా లేని పరిస్థితి అక్కడక్కడ ఉంది. అక్కడ ఎట్లా ఇస్తారు? ఇది మొదటి అయిదు సంవత్సరాల్లో అమలు చేస్తామంటున్నారు కాబట్టి, సరైన పద్ధతిలో, ప్రణాళికబద్ధంగా పోకపోతే, ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం జరుగుతుందని మీకు తెలియచేస్తున్నాను.

పని ఇవ్వలేకపోయినప్పుడు 40 రూ.లు ఇస్తామని మనం చెపుతున్నాము. అయితే ఊరికే కూర్చొండబెట్టి ఆ రూ.40 లను ఇచ్చే బదులు సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా, ఏదైన ఒక అక్షరాస్యతా కార్యక్రమాన్ని పెట్టి, అక్షరాస్యుల్ని చేసే కార్యక్రమాన్ని మీరు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

చివరగా మీకు చెప్పేది-- ఇల్లు లేని నిరుపేదలకు, భూమి లేని నిరుపేదలకు ఈ పథకాన్ని ఎక్స్‌టెండ్ చేయాలని కోరుతున్నాను. 100 రోజుల కంటే ఎక్కువ ఎక్స్‌టెండ్ చేయకూడదు అని ఎక్కడా లేదు. కాబట్టి ఆ విషయాన్ని కూడా మనం గమనంలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఛైర్మన్ : ముగించండి. కుతూహలమ్మగారు మాట్లాడండి.

డా.కె. నగేష్ : అదే విధంగా రెవిన్యూ, పంచాయితీ కార్యాలయాల్లో సరైన స్టాఫ్ లేరు. ఎం.ఆర్.ఓ. ఆఫీసుల్లో 50 శాతం డెప్యూటేషన్ మీదే పనిచేస్తున్నారు. మిగతా డిపార్టుమెంట్లో కూడా రిక్రూట్‌మెంట్లు లేవు. అందువల్ల వర్క్‌లోడ్ పెరిగి, సామాన్యుడికి న్యాయం అందని పరిస్థితి ఉంది. ఫైల్స్ కదలని పరిస్థితి ఉంది....

ఛైర్మన్ : కుతూహలమ్మ గారూ మాట్లాడండి.

•డా. జి. కుతూహలమ్మ (వేపంజరి) : అధ్యక్షా, మరో రెండు రోజుల్లో మహిళా దినోత్సవాలు జరగబోతున్నాయి. కాబట్టి 8వ తేది తరువాత నుండి అయినా మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని మీ ద్వారా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, సుమారు 30 సంవత్సరాల కిందట ఇందిరమ్మ ప్రవేశపెట్టిన 20 సూత్రాల పథకంతో ప్రారంభమైన ఉపాధి హామి పథకాలు, ఈరోజు మళ్లీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం అనే పేరుతో పార్లమెంట్‌లో చట్టం చేసి, దానినే ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ఉపాధి హామి పథకంగా చట్టం రూపంలో తీసుకుని వచ్చారు. సోనియా గాంధీ, ప్రధానమంత్రి ఇద్దరు కలిసి ఫిబ్రవరి 2వ తేదీన ఈ పథకాన్ని దేశంలో మొట్టమొదటిసారిగా ప్రారంభించారు. దేశంలో మొత్తం 250 జిల్లాల్లో ఈ పథకం అమలుజరపబోతుంటే, మన రాష్ట్రంలోని అనంతపురం జిల్లాకు సోనియా గాంధీగారు, ప్రధానమంత్రి వచ్చి ఈ పథకాన్ని ప్రారంభించడం ఎంతో గర్వకారణం. గ్రామీణ ప్రాంతాలకు ఇది ఒక వరం వంటిదని తెలియచేస్తున్నాను.

గతంలో Food for Work Programme, N.R.E.P., Food Assurance Scheme వంటి అనేక స్కీమ్‌లను గ్రామీణ నిరుపేదలకు, వలస కార్మికులకు పని కల్పించడానికి గాను ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ఇంతవరకు ప్రవేశపెట్టిన పథకాలన్నింటిలో కన్నా, చట్ట రూపంలో తీసుకుని వచ్చింది ఈ చట్టమే. దానికి గాను కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఒకటి రెండు పాయింట్లు మాత్రమే అడుగుతున్నాను. ఉదయభానుగారి ప్రశ్నకు మంత్రిగారు ఇచ్చిన రిప్లయితో నేను ఏకీభవిస్తున్నాను. మంత్రిగారు రిప్లయ్ ఇచ్చినందుకు కూడా

• An asterisk before the name indicates confirmation by the Member.

వారికి ధన్యవాదాలు.        మన రాష్ట్రంలో ముందుగా ఎనిమిది జిల్లాల్లో అమలు చేయాలని అనుకున్నప్పటికీ, నిరంతరం కరవుతో అల్లాడుతున్న జిల్లాల్ని కూడా చేర్చాలని ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని రాయలసీమలోని అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్ని రెండవ దఫా కలిపి, మొత్తం 13 జిల్లాలకు ఈ పథకం అనువర్తించే విధంగా చేశారు. అందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

అధ్యక్షా, ఇక్కడ ఒక పాయింట్ ఉంది. మహిళలకు సమాన వేతనం కల్పిస్తామనే పాయింట్ ఉంది. అదే విధంగా కూలీల జాబితాను తయారుచేసేటప్పుడు 30 శాతం కంపల్సరీగా మహిళలే ఉండాలని కూడా చెప్పారు. మహిళలకు సంబంధించి వారి పసి పిల్లల్ని చూసేకునేందుకు గాను బాల సదనాలు ఏర్పాటు చేసి, పిల్లల్ని చూసుకునే దానికి రు.80 లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారు. సంతోషను. అయితే ఇక్కడ ఇంకొక పాయింట్ క్లారిఫై చేయాలి. అక్కడ ఎవరైన కూలీలు గాని, వారి పిల్లల ఆరోగ్యం కాని దెబ్బ తింటే వెంటనే హాస్పిటల్‌కు తీసుకుని వెళ్లతామంటున్నారు. అది మంచిదే. అయితే జిల్లాకు మూడు నాలుగు డివిజన్లు ఉంటాయి. కాబట్టి ఒక మండలం అని కాకుండా, మొత్తం డివిజన్లు అన్నీ తిరిగే విధంగా మొబైల్ వైద్య బృందాలను ఏర్పాటు చేసినట్లయితే, వెంటనే చికిత్స చేసే దానికి అనువుగా ఉంటుంది. కాబట్టి ఈ పాయింట్‌ను మంత్రిగారు పరిశీలించి, ఆ విధంగా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాను.

మ 1.00

మీరు లింక్ రోడ్స్ ఇందిర ప్రభ క్రింద పంపిణీ చేసిన భూములను చదును చేసుకోవడానికి, నీటిపారుదల చేసుకోవడానికి అని కూడా చెప్పారు. అధ్యక్షా ఏ పథకాలు వచ్చినా కూడా అనగా మా ఎమ్.ఎల్.ఏలకు ఇచ్చే నిధులు కానీ, లేకపోతే జిల్లాలో అమలు పరచే డిపార్టుమెంటుల ద్వారా వచ్చే నిధులు కానీ పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి క్రింద వచ్చిన నిధులు కానీ ఏ విధంగా కూడా దానిని చేపట్టడానికి వీలు కాకుండా కొన్ని పనులు ఉన్నాయి. ఉదా: రూరల్ హేబిటేషన్స్, హౌసింగ్ కాలనీ ఇచ్చిన హేబిటేషన్స్ లో పురాతనమైన తాగునీటి బావులు ఉన్నాయి. అవి నిరుపయోగంగా ఉన్నాయి. ఆ బావి చుట్టూరా ఇళ్లు ఉంటాయి. చాలా లోతుగా అగాధంగా ఉంటాయి. వాటిని పూడ్చడానికి ఏ విధమైన సౌకర్యం లేదు. వాటిని ఈ పథకం క్రింద చేర్చాలి. హేబిటేషన్స్‌లో ఉండి నిరుపయోగంగా ఉండి ఈ బావుల వల్ల పబ్లిక్ హెల్త్ దెబ్బ తింటోంది. చెత్తా చెదారం వేస్తున్నారు. పశువులు, కోళ్ళు, పిల్లలు బావిలో పడి చనిపోతున్నారు. అనారోగ్యానికి కారణభూతం అవుతున్నాయి. ఇటువంటి బావులను పూడ్చడానికి ఒక ట్రాక్టర్ కావాలి. ఎందుకంటే ఈ పథకంలో ఇటువంటి పనులలో మెషినరీ ఉపయోగించకూడదు అని నిబంధన ఉంది. అందుచేత నేను ట్రాక్టర్‌కు పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను. మంత్రిగారి ప్రాంతంలో కూడా బావులు ఉన్నాయి. కావున, హేబిటేషన్స్ మధ్య ఈ బావులు ఉంటాయి. ట్రాక్టర్లు ఉపయోగించినట్లయితే మట్టిని లోడ్ చేసి మళ్లీ కూలీలు అన్‌లోడ్ చేస్తారు. మట్టిని ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి కలక్టర్ స్థాయిలో జిల్లాల్లో పర్మిషన్ ఇస్తే బాగా ఉపయోగంగా ఉంటుంది. హేబిటేషన్స్ మధ్య నిరుపయోగంగా ఉన్న బావులను పూడ్చినట్లయితే పబ్లిక్ పర్పస్‌కి ఉపయోగించుకోవడానికి ఆ స్థలం ఉపయోగంగా ఉంటుంది. ఆ పాయింట్‌ను కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఈ మధ్య మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు కూడ మా దృష్టికి

తెచ్చారు. కావున ఇలా అనారోగ్యానికి కారణమవుతున్న ఈ నిరుపయోగంగా ఉన్న బావులను కూడా మంత్రి గారు దృష్టిలో పెట్టుకోవాలని దీనికి ట్రాక్టర్ సౌకర్యం కలిగించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఇంతకు ముందు పనికి ఆహారం పథకం, ఆహార హామీ పథకం వీటిలో డబ్బు ఇచ్చేప్పుడు కాని, బియ్యం పంచినప్పుడు కాని మాకు కొంతే ఇచ్చారు, కొలతలు తగ్గించారు అని కొన్ని ఆరోపణలు వచ్చాయి. వారికి కొలిచి ఇవ్వడం. లేక డబ్బు ఇవ్వడం లాంటివి కాకుండా అందుబాటులో ఉండే బ్యాంకుల ద్వారా కానీ, పోస్ట్ ఆఫీసుల ద్వారా డిపాజిట్ చేసుకుని తిరిగి తీసుకునే సౌకర్యం కల్పించారు. అది కూడా మంచి పద్ధతని తెలియజేసుకుంటున్నాను.

ఏది ఏమైనా 13 జిల్లాలు అనే కాకుండా రాష్ట్రంలో ఉండే ఇతర జిల్లాలకు అనగా, మొత్తం రాష్ట్రం అంతటా ఉపాధి పథకాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మరొకసారి ఈ పథకానికి మద్దతు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎస్. శైలజానాథ్ (శింగనమల) :- అధ్యక్షా, భారతదేశ చరిత్రలో జరిగిన గొప్ప సంఘటన గురించి మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. 28.2.2006 న భారత దేశ గౌరవ ఆర్థిక శాఖామంత్రి చిదంబరం గారు బడ్జెట్‌లో రు.14,300 కోట్లు జాతీయ ఉపాధి హామీ పథకానికి కేటాయిస్తూ ఇది భారత దేశంలో ఆకలిని, పేదరికాన్ని ఎదుర్కోవడానికి ఉద్దేశించబడిందనీ, అవసరం అయితే మళ్లీ నిధులు కేటాయిస్తామని చెప్పారు. భారత దేశం ప్రధానంగా వ్యవసాయిక దేశమని చాలాసార్లు చెప్పుకున్నాము. వ్యవసాయం అనుబంధ వృత్తులతో నిండిపోయింది. అంతేకాకుండా ఈ దేశంలోని పారిశ్రామిక వేత్తలకు వ్యవసాయ రంగానికి ముడిపడి ఉంది. పార్లమెంటులో మాట్లాడుతూ 8 శాతం జాతీయ ఆర్థిక పరిస్థితి పెరిగిందని చెబుతూ గ్రామీణ రైతాంగంలో గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగం పెరిగిందని ఆందోళన వెలిబుచ్చడం జరిగింది. కొన్ని సర్వేలు గమనించినట్లయితే ఈనాడు దేశంలో 26 శాతం మంది బిలో పావర్టీ లైన్ ఉన్నారని అన్నారు. వలసపోయే వారి సంఖ్య 35 శాతానికి చేరింది. ఇందులో 14 శాతం కుటుంబాలకు కుటుంబాలే బతుకుతెరువు కోసం జిల్లాలు, రాష్ట్రాలు దాటిపోతున్నారు అన్న వాస్తవాన్ని తెలియజేస్తున్నాను.

అంతే కాకుండా అంతర్జాతీయంగా వచ్చిన అనేక మార్పులు దేశంలో జరుగుతున్న అనేక కారణాల వల్ల నిరుద్యోగం పది శాతానికి చేరుకుందని తెలియజేస్తూనే భారత గ్రామీణ ప్రాంతంలో 48.6 శాతం రైతులు రుణభారంతో కుంగిపోతున్నారన్న వాస్తవాన్ని సర్వేలు మన ముందు ఉంచాయి. చట్టం గురించి మాట్లాడేటప్పుడు ఇది చాలా గమనించాలి. పత్రికలలో వార్తలు వస్తున్నాయి. 33 లక్షలకు పైగా జాబ్‌కార్డ్ కోసం అప్లయ్ చేశారని కొన్ని రాజకీయ పార్టీలు ఉత్సాహంగా కూలీలను చేర్పిస్తున్నారని అనర్హులైన వారు, ఒకే కుటుంబంలో ఇద్దరూ, ముగ్గురు కూడా ఉంటున్నారని చాలా విషయాలు వస్తున్నాయి. ఈ చట్టం యొక్క గొప్పతనం దాని వెనుక ఉన్న పాత్రోచిత్యం అర్థం చేసుకోకపోతే ఈ చట్టాని నిర్దేశించిన రీతిలో ఉపయోగపడదు. గతంలో అనేకమైన పథకాలు వచ్చాయి. అందులో కొన్ని మాత్రమే పాక్షికంగానూ, అతి తక్కువ పూర్తిగానూ లబ్ధిదారులకు లక్ష్యాలను సంపాదించి పెట్టి వెళ్లిపోతున్నాయి.

భారత దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడే విధంగా ఉపాధి హామి పథకం చట్టబద్ధం చేయడం జరిగింది. దీనియొక్క ప్రాధాన్యతను మనం అందరమూ చిత్తశుద్ధితో ఆలోచించి తీరవలసిందే. లేకపోతే అనేక పథకాలలో భాగంగా అనేక చట్టాలలో భాగంగా ఇదీ కలసిపోతుంది.

చైర్మన్:- క్లారిఫికేషన్స్ అడగండి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలి.

డా. ఎస్. శైలజానాథ్:- అధ్యక్షా, ఆపమంటే ఆపుతాను. I want to talk about so many important things because it is not a simple act. No problem. So many Members have taken so many hours. ఆకలిపైన, పేదరికం పైన పోరాటానికి ఒక చట్టాన్ని రూపొందించడం జరిగింది. గాంధీ మహాత్ముడు చెప్పిన కొన్ని విషయాలను గుర్తు తెచ్చుకుంటే బాగుటుంది. " ఆకలి అత్యంత అవమానకరమైన విషయం" అని చెప్పారు. "ఆ ఆకలికి ఎన్నో కారణాలు ఉన్నా ఆ కారణాన్ని చూపించేది పేదరికం తప్ప మరొకటి కాదు. ఆ పేదరికం ఆకలిని కలిగిస్తుంది. అవమానాలను కలిగిస్తుంది. చివరకు మనిషిని మానవత్వం నుంచి దూరం చేస్తుంది." అని మహాత్మా గాంధీ గారు చెప్పారు. భారత దేశం 200 సంవత్సరాల పరాయిపాలనలో మగ్గిన తరువాత స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత దేశ భక్తులు, అనేక మహనీయులు, నెహ్రూ గారు, ఇందిరాగాంధీ గారు ఇంకా అనేక మంది ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ దేశాన్ని సుసంపన్నంగా, సౌభాగ్యంగా, శక్తివంతంగా మార్చడానికి చాలా కష్టపడ్డారు. ఈ మధ్యలో వచ్చిన కొన్ని కాంగ్రెసేతర ప్రభుత్వాలు చేసిన కొన్ని పనులు ఇక్కడ చెప్పక తప్పదు. ఆ రోజు ఉన్న అవసరాల దృష్ట్యా, ఆ రోజు ఉన్న ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని 1991 లో మన దేశం సంస్కరణలు తెచ్చింది. కొన్ని కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఆ సంస్కరణలను మానవత్వం లేకుండా అమలు చేయడం వల్ల మనిషిని మనిషిగా కాకుండా మానవ యంత్రాగాలుగా చూడడం వల్ల అనేకమైన అవలక్షణాలు, కష్టాలు ఈ దేశంలో వచ్చి పడ్డాయి. కాంగ్రెస్ పార్టీకి ఒక తాత్విక చింతన ఉంది. వ్యక్తులకు, వ్యవస్థకు, రాజకీయపార్టీలకు తమదైన తాత్విక చింతన కలిగి ఉండాలి. తెలుగు దేశం పార్టీ వారిలా ఎటుపడితే అటు ఏ రోజుకు దొరికినది ఆ రోజుకు మోసుకుపోయే విధంగా కాకుండా ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి.

మ 1.10

నాకు అర్థం అయినంతవరకు కాంగ్రెస్ పార్టీ సామాన్య ప్రజల ఆకాంక్షలను, అవసరాలను తీర్చే క్రమంలో , భారత జాతియొక్క అన్ని వర్గాల ప్రజల కళ్లలో వెలుగు చూడడం కోసం ' సర్వేజనా సుఖినోభవంతు ' అనే ఏకైక తత్వ చింతనతో మన దేశంలో పని చేస్తూ వుంది. అధ్యక్షా, ఈ దేశ ప్రజల కోసం, ఈ దేశ సౌభాగ్యం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక రకాల పనులు చేసింది. ఈ పార్టీ చాలా విప్లవాత్మకమైన పనులు చేసింది. భూసంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ , అంతే కాకుండా యస్సి, యస్టి, బిసి, మైనారిటీ వర్గాలు ధైర్యంగా నోరు విప్పి అడిగే శక్తిసామర్థ్యాలను కాంగ్రెస్ పార్టీ సాధించి పెట్టింది. ఆధునిక దేవాలయాలు అనదగ్గ పెద్ద పెద్ద డ్యాములను కాంగ్రెస్ పార్టీ కట్టింది. ప్రభుత్వ రంగంలో ఈ దేశం తన స్వంత కాళ్లపై నిలబడే విధంగా ఈ పార్టీ చేసింది. అధ్యక్షా ఈ

నేపథ్యాన్ని గమనించినప్పుడు బిజెపి ప్రభుత్వం గాని, తెలుగుదేశం ప్రభుత్వం గాని ప్రజల ఉన్నతికి, ఎదుగుదలకు ఉపయోగించబడే సంస్కరణలు చేయకుండా, మానవత్వం లేకుండా , మనుషులను పరిగణనలోనికి తీసుకోకుండా , భారత జాతిని, భారత ప్రజల ఆకాంక్షలను పరిగణనలోనికి తీసుకోకుండా సంస్కరణలను అమలుచేసిన క్రమంలో , కొన్ని అనవసరమైన ప్రాధాన్యతాక్రమాలు భారత సినేరియోలో ముందుకు వచ్చాయి. నాకు అర్థం అయినంతవరకు ఈ దేశంలో మానవత్వం లేని ఈ సంస్కరణల అమలు ఏమి సాధించిందంటే, ఏమీ లేదు. వ్యవసాయరంగం వెనుకబడింది. ఏది చేయకూడదో చెప్పినందుకు ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు చెప్పాలి . వ్యవసాయ రంగం మొత్తం కుప్పకూలిపోయింది అధ్యక్షా. ఈ దేశపు రైతు, ముఖ్యంగా మన రాష్ట్రపు రైతు ప్రకృతి వైపరీత్యాలతో విలవిల్లాడుతున్నాడు.

చైర్మన్: త్వరగా పూర్తి చేయండి.

డాక్టర్ యస్. శైలజానాథ్: సంవత్సరంలో వంద పని దినాలు కల్పించిన ందుకు భారత ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ముఖ్యంగా కరువు జిల్లాలలో పని కల్పించడం జరిగింది. ఈరోజు సువర్ణాక్షరాలతో లిఖించబడే విధంగా , భావి తరాలు చెప్పుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని చట్టబద్ధం చేస్తూ , రెక్కాడితే గాని డొక్కాడని పేద వర్గాల వారికి దీన్ని తాయిలంగా అందించిన శ్రీమతి సోనియా గాంధీ గారికి, మహానాయకురాలయిన ఆమె దయా గుణానికి నా అభినందనలు. అదే విధంగా మన ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి, రైతు బాంధవుడు, ప్రజా సేవకుడు డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ముగించే ముందుగా ఒక మాట చెప్పదలచాను. రెండవ తారీకు నుండి ఆరు నెలల లోపల ఈ చట్టాన్ని అమలుచేయవచ్చును అని తెలపడం జరిగింది. డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యిప్పటికే అన్ని దశల్లోను పనులు పూర్తి చేసింది. మొదట ప్రచారం పూర్తయింది. జాబ్ కార్డులు యివ్వడం మొదలయింది. మాట్లాడడానికి అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జె. కృష్ణారావు: అధ్యక్షా, ఇది రాష్ట్రంలో బృహత్తర కార్యక్రమం . ప్రధానంగా రెక్కాడితే గాని డొక్కాడని పాలమూరు జిల్లా వాసులు ప్రతి సంవత్సరం 10 లక్షల మంది వలసలు పోతున్నారు. ముఖ్యంగా అటువంటి జిల్లాలకు, పేద కుటుంబాలకు యిది వర ప్రసాదం . ఈ పథకాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలంటే ,నిరుద్యోగ భృతి చెల్లించబడకుండా వుండే పరిస్థితి రావాలంటే , మట్టి పనులేకాకుండా యితర పనులు చేయడానికి కూడా అవకాశం కల్పించాలి. రాష్ట్రంలో యస్‌సి, యస్‌టి, బిసి లకు యిళ్లు శాంక్షన్ చేస్తున్నాము. కొన్ని మొదలుకాని ఇళ్లు వుంటున్నాయి. అంటే అత్యంత నిరుపేద కుటుంబాల వారు బేస్‌మెంట్ లెవెల్ వరకు కట్టలేనప్పుడు అటువంటి ఇళ్లు క్యాన్సిల్ అవుతున్నాయి. ఈ స్కీమ్ ద్వారా మట్టి పనులే కాకుండా , కార్పెంటరీ వర్క్స్ , మేస్త్రీ పనులు, వడ్డెర పనులు మొదలైనవి కూడా కల్పించవలసిన అవసరం వుంది. యస్‌సి, యస్‌టి హౌసెస్‌కు సంబంధించి ఫౌండేషన్‌కు సంబంధించి రిలాక్సేషన్ కల్పించాము. వారితోబాటు యితర చేతి వృత్తుల వారికి కూడా పని కల్పించే విధంగా చేయాలి. గ్రామాల్లో గవర్నమెంట్ ల్యాండ్స్ వుంటే

స్కూల్ ప్లేగ్రౌండ్‌గా మార్చవలసిన అవసరం వుంది. అటువంటి వాటిని కూడా ఈస్కీములో చేర్చుతే బాగుంటుంది. స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం మొదలైనవి కూడా ఈ పరిధిలోకి తీసుకువస్తే బాగుం టుంది. గత ప్రభుత్వంలో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద చెక్ డ్యామ్స్ నిర్మాణం చేస్తే, అ పథకం ద్వారా చాలావరకు నిధులు దుర్వినియోగం అయినాయి. ఈ కార్యక్రమం క్రింద మట్టిపనులతో బాటుస్కూల్ బిల్డింగ్స్, ప్లే గ్రౌండ్స్ మొదలైన పనులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా గ్రామాల్లో రైతాంగం పంట కోసి కుప్పలు వేయడం, నూర్చడం చేస్తూ వుంటారు. ఆ పనులకు గ్రామాలలోని గవర్నమెంట్ ల్యాండ్స్ ఉపయోగించుకుంటే బాగుంటుంది. గ్రామ ప్రజల ఆరోగ్య క్షీణతకు ముఖ్య కారణం గ్రామంలోనే పెంట కుప్పలు వుండడం . వాటిని గ్రామం వెలుపలకు తరలించే కార్యక్రమం చేపట్టాలి. గ్రామానికి దూరంగా వుండే ప్రైవేట్ ల్యాండ్స్, గవర్నమెంట్ ల్యాండ్స్ దీనికొరకు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు గ్రామాల్లో పెన్షన్ అందని ముసలివారు, పేదలు వున్నారు. స్కూల్స్ మెయిన్‌టెనెన్స్, స్కూల్ చుట్టూ వున్న స్థలం చదును చేయడం, క్లీన్ చేయడ ం మొదలైనవి వారికి అప్పగించి వారికి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యివ్వవలసిందిగా కోరుతున్నాను. కొన్ని రూల్స్ రిలాక్స్ చేయించయినా సరే అందరికీ పని దొరికే విధంగా చేయవ లసిందిగా మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి తమ ద్వారా విన్నవిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి. శారా రాణి (పరకాల): అధ్యక్షా, అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు. దేశానికి రైతు వెన్నెముక. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. గ్రామం బాగుంటేనే జిల్లా, జిల్లా బాగుంటేనే రాష్ట్రం,రాష్ట్రం బాగుంటేనే దేశం బాగుంటాయి. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణా వెనుకబడి వుంది. వర్షాలు లేక ప్రజలు అనేక యిక్కట్లు పడ్డారు.

చైర్మన్: క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీమతి బి. శారా రాణి: తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అని తెలుగుదేశం పార్టీ వారు గొడవ చేస్తున్నారు. మా పార్టీ వారు కూడా బయటకు పోవడం చూస్తున్నాము. అది మా దౌర్భాగ్యం . ఈయొక్క జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి కుటుంబానికి 100 రోజులు ఉపాధి దొరికే అవకాశం వుంది. రాజశేఖర రెడ్డి గారి పాద యాత్రలకు దేవుడు మెచ్చి ఆకాశం గుప్పిట విప్పి భారీ వర్షాలు కురిపించడం జరిగింది. రైతులు రెండు పంటలు కాదు, మూడు పంటలు వేసుకోవడానికి సరిపడ నీరు వచ్చింది. నిజంగా రైతులు సంతోషిస్తున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కుటుంబంలో ఒకరికి ఉపాధి దొరుకుతుంది. పంటల కాలం అయిపోయిన తరువాత ఖాళీగా వుండకుండా ఈ పథకం ద్వారా ఉపాధిని పొందవచ్చును. మహిళలకు పావలా వడ్డీకి రుణం యిప్పించి అందరికీ ఆర్థిక పరిపుష్టిని కలిగించడానికి ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా మహిళలు ఉపాధి పొందుతున్నారు. రాజీవ్ యువశక్తి పథకం ద్వారా యువతకు పని కల్పించడం జరిగింది. తద్వారా కుటుంబంలోని ప్రతి వారు మేలు పొందుతున్నారు . ప్రతి గ్రామం అభివృద్ధి చెందేవిధంగా ప్రవేశ పెట్టిన ఈపథకాన్ని నేను అభినందిస్తున్నాను.

మ . 1.20

మా పార్టీ వారు ఆరుమంది మంత్రులుగా ఒకటిన్నర సంవత్సరాల కాలం వున్నారు. కానీ మా ప్రాంతాలకు నిధులు యిచ్చింది కాని, మమ్ములను అభివృద్ధిపరచింది కాని లేదు. ఎన్నికలకు ముందు తెలంగాణా ప్రాంతం వెనుకబడింది, వెనుకబడింది అంటూ గగ్గోలు పెట్టారే తప్ప , తరువాత ఏమయినా బాగు చేశారా అంటే ఏమీ బాగుచేసిన పాపాన పోలేదు. కేంద్రంలో మంత్రిగా వున్న మా అధ్యక్షుడు కేంద్రం నుండి నిధులు తెచ్చిన పాపాన పోలేదు . కేవలం తెలంగాణా వెనకబాటు తనాన్ని ఆధారంగా చేసుకొని నిందలు వేస్తూ , తెలంగాణా అబివృద్ధిపథంలో నడవకుండా చేశారు. మా పార్టీలోని ప్రతి ఒక్కరిని అడుగుతున్నాను.

( ఇంటరప్షన్స్)

ఇందిరమ్మ పథకం ద్వారా, రాజీవ్ యువశక్తి పథకం ద్వారా, మహిళలకు పావలా వడ్డీకి రుణాలు యివ్వడం ద్వారా , యితరత్రా పథకాల ద్వారా గ్రామాలను సశ్యశ్యామలంగా తీర్చిదిద్దడం కోసం డాక్టర్ రాజశేఖర రెడ్డిగారు చేస్తున్న ప్రయత్నాన్ని నేను హర్షిస్తున్నాను. మా పార్టీ వారు చేసిన తప్పులు క్షమించవలసిందిగా కోరుకుంటూ , ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్ ): అధ్యక్షా, జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు వరప్రసాదం . ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా సంవత్సరంలో వంద రోజులు ఉపాధి కల్పించడం జరుగుతోంది. ఇది చారిత్రక సత్యం అని మనవి చేస్తున్నాను. స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయకరణ, భూసంస్కరణలు, రాజభరణాల రద్దు మొదలైన సంస్కరణలు చేపట్టిన నేపథ్యంలో ఆమె కోడలు శ్రీమతి సోనియా గాంధీ ఈ పథకాన్ని రూపొందించడాన్ని మనమందరం శ్లాఘించవలసిన అవసరం వుంది. గత ప్రభుత్వంలో చేపట్టిన ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఫుడ్ ఫర్ పార్టీ వర్కర్స్‌గా తయారైంది. ఆ విధంగా కాకుండా పూర్తిగా వలసల నివారణ కోసం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించారు. గతంలో కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి చందంగా పరిస్థితి వుండేది. అల్లుడు యింటికి వస్తే ఏమి పెడదాము? కూతురు కాపురానికి వెడుతూ వుంటే ఏమి యిద్దాము? అంటే దిక్కు తోచని పరిస్థితి. చిప్ప చేత పట్టుకొనే పరిస్థితి అది. నేడు యుపిఎ గవర్నమెంట్‌లో ఈ పథకం తీసుకురావడం, తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలను ఈ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేర్చడం జరిగింది. ఈ ఘనత డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది. వెనుకబడిన తెలంగాణా జిల్లాలను అభివృద్ధి చేసేందుకు రాజశేఖర రెడ్డి గారు ఎంతో కృషి చేస్తున్నారు. వారి కృషికి ఈ ఒక్క ఉదాహరణ చాలదని సభా ముఖంగా మనవిచేస్తున్నాను. మరొక ముఖ్య విషయం ఈయొక్క 40 శాతం క్యాష్ కాంపొనెంట్‌లో పర్మనెంట్ వర్క్స్ చేసుకునే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వీలు కల్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ' కుటుంబం ' అనే పదానికి సంబంధించి మంత్రిగారు క్లియర్‌గా డెఫినిషన్ యివ్వలేదు. కుటుంబానికి నిర్వచనం యిచ్చేటప్పుడు క్లియర్‌గా 18 ఏళ్లు పైబడి మెజారిటీ వచ్చిన ప్రతి కుటుంబ సభ్యునికి జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద జాబ్ కార్డులు యిచ్చే వీలు కల్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు .

శ్రీమతి యస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత): అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, బడుగు వర్గాల ప్రజలకు మేలు చేస్తాము. అట్టడుగు వర్గాల ప్రజలఅభ్యున్నతికి పాటు పడతాము అని కాంగ్రెస్ పార్టీ అధినాయకులు ఆనాడు మాట యిచ్చారు. ఈనాడు మా మాటలు నీటి మూటలు కావు సుమా అని నిరూపిస్తూ ఒక్కొక్క హామీని అమలుపరుస్తూ వస్తున్నారు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ, ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్. అధ్యక్షా, ఆనాడు ' గరీబీ హటావో ' నినాదంతో శ్రీమతి ఇందిరా గాంధీ పేద ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం పొందుతే ఈనాడు వారి అడుగుజాడల్లో నడుస్తూ ' కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం ' అంటూ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ప్రజలకు యిచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకం అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నారు. అధ్యక్షా, సారవంతమైన భూమిలో ఒక విత్తనం పడితే మొలకెత్తి మహా వృక్షమై మంచి ఫలాలను యిస్తుంది. అలాగే పేద ప్రజలకు సేవ చేయాలన్న తపన, అందరూ బాగుపడాలన్న ఆలోచన వున్న నాయకుడు ఏ పని అయినా మొదలుపెడితే తప్పకుండా సత్ఫలితాలు యిస్తుంది. ఈయొక్క జాతీయ ఉపాధి హామీ పథకాన్ని డాక్టర్ మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారంటే కారణం మన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి ఏపని చేపట్టినా తప్పక విజయవంతం అవుతుందనే నమ్మకంతోనే. ఈ పథకాన్ని మన రాష్ట్రంలోని 13 జిల్లాలలో ప్రవేశపెట్టడం జరుగుతుంది. అధ్యక్షా, ' ఉన్న ఊరు, కన్నతల్లి స్వర్గం కన్నా మిన్న ' అన్నారు. ప్రతి వారికి తమ కుటుంబ సభ్యులతో కలిసి హాయిగా బ్రతకాలని వుంటుంది. కానీ చేయడానికి పని లేనప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో బ్రతుకుతెరువు కోసం పొట్ట చేతపట్టుకొని వలసలు పోతున్న వ్యక్తులు మన రాష్ట్రంలో కోకొల్లలు.

( బెల్ )

ఈ వలసలను అరికట్టవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, ఈయొక్క జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన ఆంధ్రప్రదేశ్‌లో వలసలు పోతున్న వారి వలసలను అరికట్టి, వారి బాగుకోసం మంచి బాట చూపించడం కోసం ప్రవేశపెట్టిన పథకంగా నేను భావిస్తున్నాను. ఈ పథకం సక్రమంగా అమలు జరిగే విధంగా మనమందరం కృషి చేసి మన రాష్ట్రంలోని ప్రజలందరికి మేలు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.30 srn/kbs

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, డాక్టర్ నాగేష్ గారు ఒక మాటన్నారు. కమ్యూనిస్టులు లేకుండా డిస్కషను జరుగుతోందన్నారు. టిఆర్ఎస్ వాళ్లు కూడా మాకు, యుపిఎకు పార్టనర్స్. వాళ్లందరూ కూడా ఉంటేనే సంతోషంగా ఉంటుంది. కాని దురదృష్టవశాత్తు ప్రపంచం అంత అభినందిస్తున్నా, ఈ కార్యక్రమాలు డిస్కషనులోకి వస్తే ఈ హౌసులో డిఫరెన్స్ ఆఫ్ ఒపీనియెన్ ఉంటే, ఇది అయిపోయాక అడగవలసి ఉండేది. వాస్తవమైన సూచనలు చేసి ఉండాల్సింది. కాని ప్రభుత్వం ఈరోజు చాలా జాగ్రత్తగా ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా దీనిని రూపొందించడం జరిగింది.

నాగేష్ గారు ఫ్యామిలీ డెఫినిషను అడిగేరు. నేను పదే పదే చెప్పాను. Husband, wife and dependant children. అంటే మైనర్ చిల్డ్రన్. మేజర్ అయిన వాళ్లు మేజర్ అయినాకనే పెళ్లి

చేసుకోవాలి. మేజర్ కాకుండా చేసుకుంటే అది చట్ట విరుద్ధం. జైలు శిక్ష పడుతుంది.అంత డీప్‌గా పోవలసిన అవసరం లేదు. Any major can have a job card.

ఇంకో మాట. హేండ్లూమ్ వీవర్సు, వివిధ ఆర్టిజాన్స్ గురించి చాలా మంది మాట్లాడేరు. వాటికి ఏ రకమైన పనులూ కల్పించే అవకాశం మనకు లేదు. అయితే వారికి విధానపరంగా పొందుపరచిన దానిలో అడ్జస్టు కాకపోతే ఖచ్చితంగా వారికి ఇవ్వడం జరుగుతుంది.

హౌసింగ్ విషయంలో రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద వానికి ఇందిరమ్మ పథకం ద్వారా ముఖ్యమంత్రి గారు శాంక్చ్యురేషన్ అనే కాన్‌సెప్టు మీద రాష్ట్ర వ్యాప్తంగా 3 సంవత్సరాలలో ఇళ్లు ఇస్తామని చెప్పారు అన్నాక ఈ ప్రోగ్రాంలో దానికి అవకాశం లేదు కనుక దానిలోకి ఇది తీసుకుంటున్నారు. ఒక రాంగ్ కాన్‌సెప్ట్ ఉంది. కేవలం భూమి ఉన్న వారికే అని. భూమి ఉన్న వాళ్లు కాదు. వాళ్లు చాలా తక్కువ ఉన్నారు. రైతు కూలీలు ఉన్నారు. ఇతర కూలీలున్నారు. భూములలో పని చేసేటప్పుడు వారికి అవకాశం కలుగుతుంది. ఖచ్చితంగా వారికి పని దొరికే అవకాశం ఉంటుంది.

ఇంకో మాట కుతూహలమ్మ గారు అడిగింది, కొన్ని చోట్ల ఇంత ఎక్సర్‌సైజ్ చేసి, ఇంత పని అవుట్ టర్న్ ఉందని మాట్లాడేము. దానిలో కూడా ఏరియాస్‌ని బట్టి భూమి ఏ రకంగా ఉందో దానిని బట్టి పరిగణనలోకి తీసుకుంటే జిల్లా జిల్లాకు వ్యత్యాసాలుంటాయి. హార్డ్ సాయిల్ ఉంటే ఒక రేటు ఉంటుంది. టర్న్ అవుట్ ఆఫ్ ద వర్క్ వేరే రకంగా ఉంటుంది.

అదే విధంగా పూడికలు తీసే చోట ట్రాక్టర్సు వాడకూడదు. చెరువులలో పూడిక తీసిన మట్టిని పొలాలలో వేసుకుంటే ఉపయోగం కనుక అక్కడ ట్రాక్టరును ఉపయోగించుకోవచ్చును. ఇటువంటి పనుల ద్వారా భవిష్యత్తులో ఉపయోగపడేలా ఎలా సృష్టించుకోగులుగుతామో అక్కడ 40 – 60 నిష్పత్తి మీద 40 శాతం ట్రాక్టర్సు గాని, తప్పనిసరి ఖర్చు చేస్తే 60 శాతం కేవలం వేజ్ మీద ఖర్చు చేయడానికి అవకాశం ఉంది.

కుతూహలమ్మ గారు అడిగేరు, బావుల్ని పూడ్చాలని. ఇది ఇబ్బందికరం అని అనుకోను. పూడ్చడం అవసరమని జిల్లా యంత్రాంగం అవసరం అనుకుంటే పూడ్చడానికి వేరే చోటు నుంచి మట్టి, ఇసుక తీసుకురావలసి ఉంటుంది . దానికి ట్రాక్టరు అవసరం అవుతుంది. మొత్తం కార్యక్రమం లో 40 శాతం కంటే ట్రాన్సుపోర్టుకు ఖర్చు చేయడానికి వీలు లేదు. ఈ రోజు ప్రజలు కోరుతున్నారు, బ్యాంకులు పోస్టాఫీసుల ద్వారా ఇవ్వమని. వారు కోరిన మేరకు మధ్య దళారులు వగైరా లేకుండా బ్యాంకులు పోస్టాఫీసుల ద్వారా ఇవ్వడం జరిగింది.

పూడిక తీయడానికి క్రేన్ వాడవచ్చా అంటున్నారు, నిబంధనలు ఒప్పుకోవు. తీసిన ఆ పూడిక వేరే పొలాలలోకి పోసుకోడానికి ట్రాక్టరు ఉపయోగించవచ్చు. నిబంధనలు డీవియేట్ కావడానికి ఆస్కారం లేదు. గతంలో రాష్ట్రం అప్రదిష్ట పాలయింది, మిస్‌యూజ్ చేశారని. దయచేసి ఈ

ప్రభుత్వానికి అటువంటి పేరు తెచ్చే అవకాశం రానివ్వకండి. నిబంధనల మేరకు పని చేద్దాం. సద్వినియోగం చేసుకుందామని మనవి చేస్తున్నాను.

డెప్యుటేషన్ అన్నారు. ఇంజనీరింగు డిపార్టుమెంటు వంటి చోట్ల కొన్ని డిపార్టుమెంట్సులో ఎక్సెస్‌గా ఉన్నారు. అవకాశం ఉంటేనే డెప్యుటేషన్ తీసుకుంటాము. లేకపోతే లేదు.

ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. టిఆర్ఎస్ వారు సస్పెండ్ అయినా నాగేష్‌గారు అటెండ్ అయ్యారు, సస్పెండ్ కాకుండా. వచ్చి నాలుగు మాటలు మాట్లాడేరు. అట్లా బుద్ధి నేర్చుకుంటే బాగుంటుంది. మంచి కార్యక్రమాల మీద డిస్కషను జరుగుతూ వుంటే, బయటకు పోవడం వంటివి సబబు కాదు. ప్రొటెస్టు చేయడానికి అవకాశాలు ఉన్నాయి. కమ్యూనిస్టు సోదరులు, టిఆర్ఎస్ వాళ్లు అందరూ ఉంటారని భావించాను. ఈ యాక్టు తేవడానికి వాళ్లు కూడా దీనిలో పాల్గొన్నారు కదా. ఈ యాక్టు డిస్కషను లేకపోవడం యు.పి.ఎ.ని గౌరవించడం కాదు. ఇంతకు ముందు క్లారిఫికేషను అడిగితే చెప్పాను. పాయింట్సు అడిగేరు. క్లారిఫికేషన్సు కంటే ప్రశంసల జల్లు బాగా వచ్చింది. నాకు పూర్తి విశ్వాసం ఉంది. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి నాయకత్వం కింద బ్రహ్మాండంగా ఈ కార్యక్రమం సాగుతుంది. ఈ రాష్ట్రంలో పేదరికాన్ని తొలగించి, పొట్ట చేతబట్టుకున్న ప్రతి ఒక్కరికి సహకారాన్ని అందించి రెండు పూటలా తిండి సమకూర్చే కార్యక్రమం ఇది. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ పి. జనార్దనరెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో జాతీయ గ్రామీణ పథకం అమలు చేసే విషయంలో మంత్రి గారు చెప్పారు. చాలా సంతోష కరమైన విషయం. ముఖ్యంగా ఈ చట్టం తీసుకు వచ్చినందుకు మన నాయకురాలు సోనియా గాంధీ గారిని, మన్మోహన్ సింగు గారిని అభినందించాలి. కొన్ని అనుమానాలున్నాయి. మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ మధ్య దుబాయ్‌లో కరీంనగరు నుంచి, మహబూబు నగరు నుంచి వెళ్లిన కార్మికులు చాలా ఇబ్బందుకు గురయ్యారు. ముఖ్యంగా అస్సాంలో జరిగింది టీవీలో చూశాము. అక్కడ కరీం నగరు నుంచి పోయిన వాళ్లకు అనారోగ్యం చేస్తే వాళ్లను ఆదుకునే వాళ్లు లేరు. తిండి లేదు. కూలి పని కూడా ఇవ్వడం లేదు. అటువంటి వాళ్లకు ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల వారైన అనంతపూరు, కరీం నగరు, మహబూబునగరు నుంచి పోయిన వారి గురించి ఎమ్మెల్యేలతో ఒక కమిటీ వేసి, విచారించి మళ్లీ వారిని తీసుకురావడానికి ఎష్యూరెన్సు ఇచ్చి, చర్య తీసుకుంటారా?

ఇప్పుడు వంద రోజులు పని అంటున్నారు. ఎప్పుడిస్తారు? మార్చి, ఏప్రిల్ మాసాల్లో కంటిన్యూగా ఇస్తే వేసవి కాలంలో బాగుంటుంది. వంద రోజుల టైము ఎట్లా ఫిక్సు చేశారు? సంవత్సరంలో 100 రోజులు అంటే నాలుగు రోజులు నాలుగు రోజులు చొప్పున ఇస్తే దేనికోసం చేసుకుంటారు?

ఇది సెంట్రల్ గవర్నమెంటు పెట్టింది. సెంట్రల్ గవర్నమెంటు మినిమం వేజ్ పెట్టింది. ఎక్కువ నిధులు సెంట్రల్ గవర్నమెంటు నుంచి వస్తున్నాయి కాబట్టి మినిమం వేజ్ వాళ్లు పెట్టినట్లు ఇస్తే బాగుంటుంది. ఎంత ఇవ్వబోతున్నారు? దీనిని క్లారిఫై చేయాలి.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, జనార్దన రెడ్డి గారు అడిగిన వాటిలో చాలా వరకు ఇంతకు ముందే చెప్పాను. వేజెస్ ఇష్యూలో ఇది అవసరం. చాలా క్లారిటీతో చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం వారు దేశ స్థాయిలో ఒక కామన్ వేజ్ పెట్టాలని, ప్రాంతీయవారీగా వేజ్‌ని పెట్టే వరకూ అదే ఖచ్చితంగా అంటే రూ.60 కంటే తక్కువ ఉండదు. ఎక్కువే ఉంటుంది. కేంద్రప్రభుత్వం చెప్పింది. అటువంటి నిర్ణయం తీసుకునే వరకు మినిమం వేజ్ యాక్టు ప్రకారం ఏ రాష్ట్రంలో మినిమం వేజ్ ఎంత ఉందో దానిని ఎడాప్టు చేసుకోమన్నారు. మన రాష్ట్రంలో రూ.80 ఉంది. దానిని ఎడాప్టు చేస్తున్నాము.

భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి, రేటు సజెస్టు చేస్తే ఆ వేజ్ ఇవ్వవలసి వస్తుందని చాలా క్లియర్‌గా తెలియజేస్తున్నాను.

ఇంకో విషయం మరిచిపోయాను, కుతూహలమ్మ గారు అడిగింది. మొబైల్ మెడికల్ యూనిట్సు అన్నారు. అది కాదని కాదు గానీ, హెల్త్ ఇన్సూరెన్సు స్కీము గురించి చాలా పర్టిక్యులర్‌గా ఉన్నారు. జాబ్ కార్డ్ హోల్డర్సుకి హెల్త్ ఇన్సూరెన్సు చేయాలని. గ్రూప్ ఆఫ్ మినిస్టర్సుకి ఎన్‌ట్రస్టు చేశారు.

మ . 1 . 40

కొద్దిరోజులలో నిర్ణయం తీసుకుని ఇన్‌స్యూరెన్స్ తప్పకుండా మారేవిధంగా చేస్తామని మనవిచేస్తున్నాను . దుబాయి ఎన్ ఆర్ ఐ కమిటీ రాష్ట్రప్రభుత్వం అపాయింట్ చేసింది . వారు స్టడీచేసి కమిటీ నిర్ణయం తీసుకుంటే దానిని బట్టి వారి సమస్యలు డిస్కస్ చేయడానికి స్పీకరుగారు ఒప్పుకున్నారుట . నా సబ్జక్టు ఉంటే ఖచ్చితంగా స్పందిస్తానని మనవిచేస్తున్నాను . ఇది ఎంప్లాయిమెంట్ స్కీముకు సంబంధించినది కాదు . నాకు వారిపై సానుభూతి ఉంది . దుబాయికి నేను వెళ్లినపుడు వారి ఇబ్బందులను నన్ను కలిసి తెలియజేశారు . ముఖ్యమంత్రిగారు కమిటీ వేశారు . వారు స్టడీ చేస్తున్నారు . అసెంబ్లీలో డిస్కషన్‌కు వచ్చినపుడు దానిపై తగు నిర్ణయం తీసుకుందామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పి . జనార్థన రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు దుబాయి వారి గురించి ఎన్ ఆర్ ఐ కమిటీ వేశామని తెలియజేశారు . అందులో ఎక్కువగా కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందినవారు వలసలు ఎక్కువగా వెళ్లారు కాబట్టి ఆ జిల్లాల ప్రజా ప్రతినిధులను పెడితే వారు గుర్తుపడతారు . మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో పనిచేస్తున్నారు . అస్సాం, ఢిల్లీ లలో చేస్తున్నవారి గురించి చర్య తీసుకోండి . దానికి శాసనసభ్యుల టీం ఆ జిల్లాలకు సంబంధించినవారిని పంపండి . వారు వచ్చేట్లు చేయండి .

శ్రీ డి .(శీనివాస్ ః మేము పదే పదే చెబుతూ వస్తున్నాము . కొన్ని గ్రామాలలో వలస వెళ్లిన వారి గ్రామస్థుల ద్వారా తెలియజేయాలని చూస్తున్నాము . ప్రభుత్వపరంగా ఎక్కడయితే ఎక్కువగా సెటిల్ అయ్యారో వారికి మెసేజ్ ఇస్తున్నాము . ఈ విషయం దేశం మొత్తం మీద చర్చ జరుగుతున్నది . ప్రతి రాష్ట్రంలో ఈ కార్యక్రమం ఉంది కనుక వారందరికీ మెసేజ్ వెళ్లింది . చిన్న వేజెస్ కొరకు వెల్లినవారు రిటరన్ వచ్చారు . ఇంకా ప్రభుత్వం ప్రాపగాండా చేసి చర్య తీసుకుంటుంది . ఎన్ ఆర్ ఐ విషయం నాకు సంబంధించిది కాదు . లేకపోతే ప్రభుత్వాన్ని జనార్థన రెడ్డిగారు అడుగవచ్చు . ముఖ్యమంత్రిగారిని అడుగవచ్చు . వివిధ దశలలో రాష్ట్రంలో వారందరికీ మెసేజ్ పోతే వారంతా తిరిగి వస్తున్నారు . వారి నియోజకవర్గానికి సంబంధించిన వారు ఉన్నారు కనుక శ్రద్ధ తీసుకుని చేస్తున్నారు అని తెలియజేస్తున్నాను .

ఛైర్మన్ ః ఈ సబ్జక్టుమీద స్పీకరుగారు అరగంట చర్చకు అనుమతించారు . అది వస్తుంది .

# 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెటు) పై చర్చ

గ్రాంట్ల కొరకు అభ్యర్థన - మూడవరోజు

అభ్యర్థన నెం. **XXXIII (33) - పెద్దతరహా, మధ్య తరహా నీటిపారుదల**

అభ్యర్థన నెం. **XXXIV (34) - అడవులు,పర్యావరణం శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చిన్న తరహా నీటిపారుదల**

అభ్యర్థన నెం. **XXXV (35) - సమాచారం, పౌర సంబంధాలు, ఇంధనం, బొగ్గు గనులు**

అభ్యర్థన నెం. **XI (11) - రోడ్లు, భవనాలు, ఓడరేవులు (కొనసాగింపు)**

శ్రీమతి జి . అరుణ కుమారి (చంద్రగిరి) : అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఇరిగేషన్, రోడ్లు, ఎలక్ట్రిసిటీ మీద మాట్లాడే అవకాశం ఒక మహిళకు ఇచ్చినందుకు ధన్యవాదాలు . వ్యవసాయ రంగానికి మౌలిక వసతులైన సాగునీరు, విషయంలో రాష్ట్రప్రభుత్వం చూపుతున్న చొరవ, తీసుకున్న చర్యలు ప్రశంశించదగినవి . అభినందనీయం . గత పాలకుల నిర్లక్ష్యం, ప్రకృతి కన్నెర్ర వలన గత 7 సంవత్సరాలలో రైతుల జీవితాలు అంధకారంలో నిలిచిపోయి ఆత్మహత్యలు చేసుకున్నారు . ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణ అంటారు . అలాంటి అన్నపూర్ణ తీవ్ర కరువు రక్కసి బారినపడి అల్లాడిపోయింది . కష్టపడి పంటపండించే రైతుల కుటుంబాలు విషాదంలో మునిగిపోయాయి . దీనికి సకాలంలో వర్షాలు పడకపోవడం ప్రధమ కారణం అయితే, పాలకులకు దూరదృష్టి, అవగాహన లేక గత 5 సంవత్సరాల కాలంలో చూస్తే దేవుడు ఇచ్చిన నీరు ఎలా వృధా అయిందో ఒకసారి పరిశీలించితే అర్థం అవుతుంది . కృష్ణాజలాలు 2001 లో 69 టిఎంసి, 2002 లో 14, 2003 లో 16, 2004 లో 16, 2005 కు గాను 1240 టిఎంసి నీరు వృధా అయింది . పెన్నా నీరు 2001 లో 46, 2002 లో 128 టిఎంసి వృధా కాగా, గోదావరిలో 2001 లో 2884 టిఎంసి, 2002 లో 1773, 2003 లో 2985, 2004 లో 1674, 2005 లో 3400 టిఎంసిల నీరు వృధా అయింది . గతంలో సాగునీటి పథకాలు, జలాశయాలు నిర్మించి ఉంటే నీరు వృధా అయ్యేది కాదు.

CHAIRMAN: Aruna garu, you can continue your speech tomorrow. The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 1.46 p.m., to meet again at 8.30 a.m., tomorrow i.e., Tuesday, the 7th March, 2006)